
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 67 | ది.9-5-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## భారత్‌పై దాడులకు తెగబడ్డ పాకిస్థాన్

**న్యూఢిల్లీ,మే 8 (వార్తాప్రభ) :** భారత్‌పై మరోసారి దాడులకు తెగబడ్డ పాకిస్థాన్. జమ్మూకశ్మీర్ లో విచక్షణారక్షితంగా పాక్ దాడులు. జమ్మూలోని వైమానిక స్థావరంపై పాకిస్తాన్ దాడి. జమ్మూ విమానాశ్రయ పరిసరాల్లో భారీగా ఫైరింగ్, జమ్మూ నగరం మొత్తం బ్లాక్ అవుట్. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని హెచ్చరిక. జమ్మూలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, జమ్మూలో విద్యుత్ నిలిపేసిన అధికార యంత్రాంగం.

# రాజస్థాన్, పంజాబ్‌లలో హై అలర్ట్

## పాకిస్తాన్ తో రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల మూసివేత

- క్షిపణులు సిద్ధం
- బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీ
- పాక్‌తో రాజస్థాన్ 1037 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు పూర్తిగా మూసివేత
- పంజాబ్‌లో పోలీసుల సెలవులు రద్దు



- ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే స్పాట్‌లోనే కాల్చివేసేలా భద్రతా బలగాలకు ఆదేశాలు

**న్యూఢిల్లీ,మే 8 (వార్తాప్రభ) :** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లలో కచ్చితమైన క్షిపణి దాడులు నిర్వహించింది. దీంతో దాయాది దేశం ఏవిధంగా స్పందిస్తుందనే విషయమై ఉత్కంఠ నెలకొంది. పాక్ వైపు నుంచి ఎలాంటి దాడులనైనా ఎదుర్కొనేందుకు భారత త్రివిధ దళాలు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దు కలిగి ఉన్న రాజస్థాన్, పంజాబ్ అప్రమత్తమయ్యాయి. ఆయా రాష్ట్రాలలో హై అలర్ట్ ప్రకటించారు. సరిహద్దులను మూసివేసి గస్తీని ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థాన్‌తో రాజస్థాన్ 1037 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉంది. దీనిని పూర్తిగా మూసివేశారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే స్పాట్‌లోనే కాల్చివేసేలా భద్రతా బలగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఇక, భారత వైమానిక దళం అప్రమత్తంగా ఉంది. ఫైటర్ జెట్స్ ప్రొటోకాల్ నేపథ్యంలో జోధ్‌పూర్, కిషన్‌గఢ్, బికనీర్‌లో విమానాల రాకపోకలపై ఈ నెల 9 వరకు నిషేధం విధించారు. సరిహద్దుల్లో యాంటీ డ్రోన్ వ్యవస్థతో పాటు క్షిపణి రక్షణ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. గంగానగర్ నుంచి రాణా ఆఫ్ కచ్ వరకు సుఖోయ్-30 ఎంకేఐ జెట్‌లు ఎయిర్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో బికనీర్, శ్రీ గంగానగర్, జైసల్మేర్, బర్మేర్ జిల్లాల్లో పాఠశాలలను మూసివేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను వాయిదావేశారు. పోలీసులు, రైల్వే సిబ్బంది సెలవులు రద్దు చేశారు. అలాగే సరిహద్దు గ్రామాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. జైసల్మేర్, జోధ్‌పూర్‌లో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు పూర్తిగా లైట్లను ఆర్పివేయాలని ప్రకటించారు. దీనివల్ల శత్రుదేశం వైమానిక దాడులు చేయడానికి కష్టమవుతుంది. ఇక, పంజాబ్‌లో పోలీసుల సెలవులను రద్దు చేశారు. ప్రజలు గుమికూడకుండా నిషేధం విధించారు. బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, బుధవారం భారత బలగాలు నిర్వహించిన క్షిపణి దాడులను 'బాధ్యతాయుత దాడులు'గా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. "ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కూల్చివేయడం, ఇండియాకు పంపబడే ఉగ్రవాదులను నిర్వీర్యం చేయడంపైనే మేము దృష్టి సారించాం" అని ఆయన అన్నారు. అయితే, భారత క్షిపణి దాడులను 'యుద్ధ చర్య'గా అభివర్ణించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 'తగిన సమాధానం' ఇచ్చే హక్కు తమ దేశానికి ఉందని అన్నారు.

# దేశంలోనే నెంబర్ వన్‌గా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం

- ప్రతి రహదారి పనులకు డెడ్‌లైన్ తప్పనిసరి..
- వర్షాకాలం రాకముందే రోడ్లు పూర్తి కావాలి
- ఆర్ అండ్ బీ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



**అమరావతి,మే 8 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రహదారులను అత్యుత్తమ నాణ్యత-నిర్వహణ కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని... అలాగే తలపెట్టిన అన్ని రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రతీ రహదారి పనులకు డెడ్‌లైన్ నిర్దేశించి, అనుకున్న సమయానికల్లా కార్యరూపం దాల్చేలా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాల రాకముందే రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. 8,744 కి.మీ వరకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర, జాతీయ రహదారులు జాతీయ స్థాయిలోనే నెంబర్‌వన్‌గా ఉండాలని సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో పూర్తిగా పాడైన 2,683 కి.మీ. రహదారులను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకం చేశారు. ఆర్ అండ్ బీలో ఉన్న 304 ఏఈ పోస్టుల ఖాళీల్లో గ్రామ, వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సివిల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

**రాష్ట్రంలో 97 శాతం మరమ్మతులు పూర్తి :** రాష్ట్రంలో రూ.860 కోట్లతో 20,060 కి.మీ. పొడవునా గుంతలు లేకుండా చేపట్టిన మరమ్మతుల పనులు 97 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.78,295 కోట్లతో 3,510 కి.మీ. పొడవైన.. 146 పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. 2024-25లో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.11,682 కోట్లతో 546 కి.మీ. పొడవైన.. 22 పనులు పూర్తి చేశామని చెప్పారు. 2025-26లో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్, ఆర్ అండ్ బీకి సంబంధించి రూ.47,788 కోట్లతో 1,186 కి.మీ. పొడవైన... 46 పనులు పూర్తి చేస్తామని అన్నారు.

# పౌరసరఫరాల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించండి

- ప్రజల సంతృప్తి పరమావధిగా తీర్చిదిద్దండి
- మే 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రేషన్ దరఖాస్తుల స్వీకరణ
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



**అమరావతి, మే 8 (వార్తాప్రభ) :** రేషన్ సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు, ధాన్యం సేకరణలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.... అవకతవకలు జరగకుండా మొత్తం వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. ప్రజల్లో పూర్తి సంతృప్తి చెందేలా సేవలు అందించాల్సి ఉందన్నారు. ఎక్కడా రేషన్ బియ్యం రీ సైక్లింగ్ జరగకుండా చూడాలన్నారు. రైస్ కార్డులో పేర్లు నమోదైనప్పటికీ, జీఎస్‌డబ్ల్యుఎస్ డేటాలో లేని 79,173 మంది వివరాలపై వెంటనే పరిశీలన చేసి సరిచేయాలన్నారు. మరోవైపు, రైస్ కార్డులకు సంబంధించి ఈనెల 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద సేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**3.94 కోట్ల మందికి ఈ కేవైసీ పూర్తి :** రాష్ట్రంలో ప్రస్తుతం 1,46,21,223 రైస్ కార్డులు ఉండగా, అందులో 4,24,59,028 మంది సభ్యులున్నారు. వీరిలో ఇప్పటికే 3.94 కోట్ల మంది మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారు. ఇంకా 23 లక్షల మంది ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంది. 0 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు, అలాగే 80 ఏళ్లకు పైబడిన వారికి ఈ కేవైసీ నుంచి మినహాయింపు ఇచ్చారు. వచ్చే నెల 30 కల్లా రాష్ట్రంలో అందరికీ ఈ కేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. అలాగే, ఈ నెల 7 నుంచి కొత్త రైస్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. దీంతో పాటు స్ప్లిట్టింగ్, అడిషన్, డిలీషన్, సరెండర్, అడ్రస్ మార్పు, అప్డేషన్ వంటి 7 సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనికి విశేష స్పందన వస్తోంది.

**50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ :** గడిచిన ఖరీఫ్ సీజన్లో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు, రబీ సీజన్లో 14.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల దగ్గర నుంచి సేకరించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రైతులకు ఖరీఫ్‌లో రూ.8,278 కోట్లు, రబీలో రూ.3,076 కోట్లు ధాన్యం సేకరణ నిమిత్తం చెల్లించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రితో జరిగిన సమీక్షలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతికి చుక్కానిలా శ్రీ సిటీ..

## శ్రీసిటీలో ఎల్ జి భారీ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ

- ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు - మంత్రి నారా లోకేష్








**తిరుపతి,మే 8 (వార్తాప్రభ) :** ఉద్యోగాలు, ఆవిష్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. దక్షిణ కొరియాకు చెందిన అంతర్జాతీయస్థాయి ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు గురువారం ఉదయం లోకేష్ భూమిపూజ చేశారు. మంత్రికి శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మేము ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఎల్ జి మరియు దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన -సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. ఎల్ జి, దాని అనుబంధ కంపెనీల ద్వారా భవిష్యత్తులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10 వేల ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్ జి సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్ అని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ : శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని లోకేష్ అన్నారు. శ్రీసిటీ ఎల్ జి ప్లాంట్ ప్రారంభమైతే, దేశానికి అవసరం అయ్యే 70 శాతం ఏసీలు ఇక్కడ నుంచే సరఫరా అవుతాయి. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్ జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు - ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున తమ నిరంతర మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నామన్నారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని లోకేష్ పేర్కొన్నారు. భారత్ లోని రిపబ్లిక్ కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# జైలు దుస్తుల్లో గాలి

- ఒకే బ్యారక్‌లో గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్
- గాలితో కుటుంబసభ్యుల ములాఖత్



**హైదరాబాద్,మే 8 (వార్తాప్రభ) :** ఓబుళాపురం గనుల అక్రమ తవ్వకాల కేసులో దోషిగా తేలి చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న కర్ణాటక ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి సాధారణ ఖైదీలా కారాగారంలో ఉంటున్నారు. మిగిలిన ఖైదీల మాదిరిగానే జైలు అధికారులు ఇచ్చిన తెల్లని దుస్తులు ధరించారు. 2011లో ఇదే జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న జనార్దన్ రెడ్డికి కోర్టు ప్రత్యేక కేటగిరీ సదుపాయాలు కల్పించింది. కానీ, ఇప్పుడు శిక్ష పడడంతో అలాంటి సదుపాయాలు ఉండవు. జైలు నిబంధనల ప్రకారం అధికారులు ఖైదీలకు ఎలాంటి సదుపాయాలు కల్పిస్తారో గాలికి కూడా అవే వర్తిస్తాయి. దీంతో నిబంధనల ప్రకారం గాలి కూడా తెల్ల దుస్తులు ధరించారు. జనార్దన్ రెడ్డితో పాటు ఓబుళాపురం కేసులో దోషులుగా తేలిన శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ కూడా అధికారులు ఇచ్చిన తెల్లని దుస్తులనే ధరించారు. వీరందరినీ ఒకే బ్యారక్‌లో ఉంచినట్టు సమాచారం. ఇక, జనార్దన్ రెడ్డిని ఆయన భార్య, కుమార్తె, సోదరుడు బుధవారం ములాఖత్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన భార్య, కూతురు కన్నీటి పర్యంతమయ్యారు.

**మధ్యంతర బెయిల్ కోసం హైకోర్టుకు శ్రీనివాస్ రెడ్డి..** ఈ కేసులో ఏ1 బీవీ శ్రీనివాస్ రెడ్డి(గాలి బావమరిది) కుమారుడి వివాహం ఈ నెల 18న జరగనుంది. కోర్టు శిక్ష ఖరారు చేయడంతో శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం జైలులో ఉన్నారు. అయితే, కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనేందుకు మధ్యంతర బెయిల్ కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించనున్నారని సమాచారం.


## దస్తావేజు పోయినది

విజయవాడ టౌన్, అరండల్‌పేట, మౌలానా వీధి, డోరు నెం. 28-23-25/1 కాపురస్తుడు (లేటు) పుప్పాల సాంబశివరావు గారి కుమారుడు పుప్పాల శివనాగరాజు అను నేను ది.01-05-2025వ తేదీన మా ఇంటివద్ద నుండి సూర్యారావుపేట సివిల్ కోర్టుల వద్దకు డాక్యుమెంట్ల నోటరీ కొరకు వెళ్లుచుండగా కవర్‌లో ఉంచిన పిడుగురాళ్ల సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో నెం.259/1981రుగా రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ సేల్‌డీడ్ మరికొన్ని కాగితములు కలిగిన కవర్ జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9848522923

## చెక్కులు, ప్రామిసరీ నోట్లు పోయినవి

ఐడిబిఐ బ్యాంకు, రింగ్ రోడ్డు బ్రాంచి, విజయవాడ కార్యాలయం వారు కాకర్ల సంజయ్, తండ్రి : కాకర్ల శివ బాబు, డోర్ నెం.1-4/1-1, బల్లెం వారి వీధి, రామవరప్పాడు-521108, సెల్ నెం. 939366445 వారి పేర జారీ చేసిన చెక్కులు 469988, 469990, 470010, 385896, 385920, 385924, 585926, 585927, 385935 నుండి 385945, 289952, 289956, 289957, 289958, 289960, 289961, 289962, 289966, 289967, 289968, 289969, 289972, 289973, 289974, 289975తో పాటుగా **రెండు ప్రామిసరీ నోట్లు** తీసుకుని రామవరప్పాడు నుండి బస్సులో బ్యాంకుకు వస్తుండగా ఎక్కడో పోయినవి. వెంటనే పరిసర ప్రాంతాలలో వెదికినా దొరకలేదు. సదరు చెక్కులను, ప్రామిసరీ నోట్లు ఎవరికైనా దొరికిన ఎడల పై అడ్రస్సుకు అందజేయగలరు. అట్లు కాకుండా వాటిని దుర్వినియోగం చేసిన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని యిందు మూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం. 9393664445, 8367004231


# ఆదర్శ రైతు మంత్రి రామానాయుడు

- దాళ్వా సాగులో ఎకరానికి 65 బస్తాల అధిక దిగుబడులు
- సొంత పొలంలో సాధించిన ఫలితాలు



**పాలకొల్లు, మే 8 (వార్తాప్రభ) :** రైతు బిడ్డగా వ్యవసాయం గురించి, రైతుల కష్టాల గురించి తెలిసిన మంత్రి రామానాయుడు ఆదర్శ రైతుగా నిలిచారు. ఆయన సొంత పొలంలో దాల్వా వరి సాగులో ఎకరానికి 65 బస్తాలు అధిక దిగుబడులు సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలతో అధిక దిగుబడులు సాధించినట్లు పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు అద్దాల పార్వతి, పాలకొల్లు మండల వ్యవసాయ అధికారి కే రాజశేఖర్ లు తెలిపారు. పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు వివరాలను వెల్లడించారు. పాలకొల్లు మండలం ఆగర్తి పాలెం గ్రామంలో మంత్రి రామానాయుడు తన ఆరు ఎకరాల విస్తీర్ణంలో వరి పి ఆర్ 126 సన్న రకం ( గ్రేడ్ ఏ) దాల్వా సాగు చేశారు. ఎకరానికి 65 బస్తాలు చొప్పున ఆరెకరాల్లో 390 బస్తాలు దిగుబడి సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందారు. ఆయన ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను తీర్చడంలోనూ, మరోపక్క కీలకమైన జల వనరుల శాఖ మంత్రిగా ఎంత బిజీగా, ఒత్తిడితో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఉండే రెండు రోజుల్లో కొద్దిపాటి సమయం దొరికినప్పుడల్లా పొలం కి వెళ్లి స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. నాట్లు వేయడం దగ్గర నుంచి కలుపు తీయడం, ఎరువులు వేయడం, పురుగుమందులు చల్లడం ఇలా ప్రతి పనిలోనూ వ్యవసాయ కూలీలతో కలిసి మేమేకమయ్యేవారు. పంటకు కావలసిన యాజమాన్య పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సస్య సంరక్షణ చర్యలు తీసుకోవడం వంటివి చేశారు.

## కానూరు చెరువు పనులను పర్యవేక్షించిన టిడిపి నేత గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,మే 8 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పరిధిలోని కానూరు పంచాయతీలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ చిన్న కానూరు చెరువు, పెదకానూరు దేవుడి చెరువుల నందు జరుగుతున్నటువంటి పూడిక పనులను పరిశీలించారు. ఈ పనుల్లో భాగంగా అక్కడ 372 ఉపాధి హామీ కూలీలను గమనించారు అలాగే వారు చేస్తున్నటువంటి పనులకు సంబంధించిన మాస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పేతా రాము ,బొమ్మిడి పేద ఏడుకొండలు ,గోపు వెంకటరమణ, బొలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, బోట్ల వెంకటేశ్వరరావు , ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు , ఫీల్డ్ అసిస్టెంట్ బోట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం శ్రీ సీతారాముల ప్రతిష్ట పూజలు



**విస్సన్నపేట,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర రామచంద్రపురం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ భరత శత్రుజ్ఞ ఆంజనేయ స్వామి వార్ల విగ్రహాలను వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో భక్తుల సమక్షంలో స్వామి వారి విగ్రహాలను రేగళ్ల వంశీకులు ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల జైపాల్ రెడ్డి ప్రముఖ లాయర్ రేగళ్ల మోహన రెడ్డి అన్న బాబు రాజ బోయిన నారాయణ గ్రామ సర్పంచ్ దేశి రెడ్డి రమా శ్రీనివాసరెడ్డి దంపతులు వల్లభనేని గిరిబాబు వల్లభనేని భాస్కరరావు భీమిరెడ్డి వెంకట రెడ్డి చెన్నారావు ఎన్ సూరిబాబు కే రాజా పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేస్తాం



**విస్సన్నపేట,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో తెల్లదవరపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులుగా రాంబాబు రామకృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అబ్జర్వర్ ఎస్ శ్రీనివాసరావు తెలియజేశారు. రాబోయే మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పోల్ మేనేజ్మెంట్ లో అనుభవం కలిగిన వారి సలహా సంప్రదింపులతో ముందుకు వెళతామని తమపై నమ్మకం ఉంచి తమకు గుర్తింపు ఇచ్చినందుకు ఆజన్మాంతం టిడిపి పార్టీకి విధేయులుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాయల సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) , గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి సురేష్ దంపతులు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కౌటూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ముచర్ల సత్యనారాయణ



**హైదరాబాద్, మే 8 (వార్తాప్రభ) :** గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం(జాంబాగ్ యాదవ సంఘం) హైదరాబాద్ జిల్లాగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముచ్చర్ల సత్యనారాయణ యాదవ్ కి యాదవ సంఘం నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ధర్మకర్త ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్, కొరివి మహేష్ యాదవ్, గడ్డం మహేష్ యాదవ్ , ముచ్చర్ల శ్రీనివాస్ యాదవ్, గోదా రాజు యాదవ్, అశోక్ యాదవ్ మరియు విజయ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యత గురించి బలోపేతం చేయడానికి గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం ద్వారా కృషి చేస్తానని చెప్పారు.

## శివాలయం వ్యవసాయ భూములు వేలం



**విస్సన్నపేట,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయానికి సంబంధించిన వ్యవసాయ భూములను పండించుకొని ఫల సాయం పొందేందుకు 15వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విడిడి ప్రసాద్ మీడియా సమావేశంలో తెలియజేశారు. సంబంధిత వివరాల కొరకు సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

# వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా కలెక్టర్లకు అవార్డులు ప్రదానం చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

● విశేష సేవలతో గరిష్ట విరాళాలు సమీకరించిన పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**విజయవాడ, మే 8 (వార్తాప్రభ) :** రెడ్ క్రాస్ ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పేద రోగులకు ఉచితంగా రక్తం అందజేస్తున్నట్టు గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. గవర్నర్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ రాష్ట్ర శాఖాధ్యక్షులు అబ్దుల్ నజీర్ గురువారం రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన వరల్డ్ రెడ్ క్రాస్, ఇంటర్నేషనల్ థలసీమియా డే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ 20 బ్లడ్ సెంటర్లను నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం 65,000 పైబడి రక్త యూనిట్లను సేకరిస్తోందని, లక్షకు పైగా యూనిట్లను అవసరమైన నిరుపేదలకు జారీ చేస్తోందని తెలిపారు. వీటిలో మూడొంతులు ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ ఉద్యమం కోసం విశేష సేవలు అందించి గరిష్టంగా విరాళాలు సమీకరించిన జిల్లా కలెక్టర్లకు గవర్నర్ అవార్డులు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ అవార్డు తన ఒక్కరి సొంతం కాదని, వరద బాధితుల సహాయార్థం, సహాయం చేసిన ప్రతి ఒక్కరి కృషికి ఇది గుర్తింపు అన్నారు. అవార్డుతో తన బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో కూడా జిల్లా ప్రజల కోసం పూర్తిస్థాయిలో, అంకితభావంతో పనిచేస్తానన్నారు. దూరదృష్టి, అపారమైన అనుభవంతో జిల్లా యంత్రాంగానికి మార్గదర్శకత్వం వహించిన ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు. తూర్పు గోదావరి కలెక్టర్ పి. ప్రశాంతి, కృష్ణా కలెక్టర్ డి.కే. బాలాజీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు కలెక్టర్ ఓ. ఆనంద్, నంద్యాల కలెక్టర్ జి. రాజకుమారి, కాకినాడ కలెక్టర్ సాగిలి షాన్ మోహన్, కర్నూలు కలెక్టర్ పి. రంజిత్ బాషా, బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి లకు పతకాలు అందుకున్న వారిలో ఉన్నారు. తొలుత గవర్నర్ రాజ్‌భవన్ నుండి వర్చువల్ విధానంలో శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో స్థాపించిన రెడ్ క్రాస్ థలసీమియా బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు. కీలక రక్త మార్పిడి చికిత్స అవసరమున్న పిల్లలు, వ్యక్తులకు మద్దతుగా ఈ పథకం చేపట్టారు. గవర్నర్ మాట్లాడుతూ ఇక రక్త కణ విభజన ఉన్న అన్ని బ్లడ్ సెంటర్లలో ట్రాన్స్‌ఫ్యూషన్ సేవలను విస్తరించాలన్నారు. కాకినాడలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ చైల్డ్ కేర్, మహిళా సంక్షేమం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొలిమహిళ సమీరా నజీర్, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం. హరి జవహర్‌లాల్, రెడ్ క్రాస్ ఏపీ రాష్ట్ర శాఖ చైర్మన్ వై.డి. రామారావు, సీఈఓ ఏ.కె. పరీడా, వివిధ జిల్లా శాఖల చైర్మన్లు, రాజ్‌భవన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.మార్కెటింగ్ గ్లోబల్ డిజిటల్ కార్యాలయం ప్రారంభం



**అమలాపురం,మే 8 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే మొట్టమొదటి ఎస్.మార్కెటింగ్ గ్లోబల్ డిజిటల్ మార్కెటింగ్ అండ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్. ఎం.టెక్ చదువుకుని ఏదో ఉద్యోగం చేసుకోవాలని ఉద్దేశంతో ఉద్యోగాలు వేటలో పడే యువకులు ఎంతోమంది తల్లిదండ్రులు కూడా మేము ఉద్యోగం చేస్తున్నాం కాబట్టి మా అబ్బాయి కూడా ఉద్యోగం చేయాలని ఉద్దేశంతో ఉంటారు. కానీ ఇక్కడ దానికి పూర్తి వ్యతిరేకంగా తల్లిదండ్రులు ఇద్దరు కుమారుని ప్రోత్సహిస్తూ ఎస్. మార్కెటింగ్ గ్లోబల్ డిజిటల్ మార్కెటింగ్ అండ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ రంగంలో కొనసాగిం చడానికి ఒప్పుకున్నారు. గిడ్డి జగన్మాత, ఏసురత్నం కుమారుడైన సుమంత్ యస్ మార్కెటింగ్ గ్లోబల్ మార్కెటింగ్ అండ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఎండిగా అధినేతగా బిజినెస్ రంగంలోనే దూసుకు పోవడానికి సిద్ధంగా ఉన్నాడు. సుమంత్ ఎంతోమందికి ఉపాధి కల్పించడానికి తను చేస్తున్న బిజినెస్ ఉపయోగపడుతుందని అనేక మందికి ఆదర్శంగా నిలబడాలని ఉద్దేశంతో ఈ మార్కెటింగ్ లోకి వచ్చానని సుమంత్ చేస్తున్న ఈ పనిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు. యువకులు ఎంతోమంది ఉద్యోగాలు లేక ఏదో ఉద్యోగం వస్తే చేసుకోపోదామని ఉద్దేశంతో ఉంటుంటే సుమంత్ మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా బిజినెస్ రంగంలోకి దూసుకు వచ్చాడు ఎంతో మంది సుమంత్ ను అనుసరించడానికి సిద్ధంగా ఉన్నారు. హైదరాబాదు నుంచి కె. సుధాకర్ తెలుగు నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుమంత్ చేస్తున్న బిజినెస్ లో గిడ్డి సత్యనారాయణ పి. గన్నవరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సైన్ చేసి తను కూడా సుమంత్ ను ఎంకరేజ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారంటే సుమంత్ గొప్పతనాన్ని తప్పకుండా పొగడాల్సిందే ఇలాంటి ఉత్సాహంతుడైన యువకుడ్ని ఆదర్శంగా తీసుకుని అనేకమంది ఈ విధంగా బిజినెస్ రంగంలో రాణించాలని ప్రారంభోత్సవానికి విచ్చేసిన పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంధువులు స్నేహితులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎం.డి సుమంత్ కు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత సేవా కార్యక్రమాలకు స్పందించి 50 వేలు విరాళం అందించిన పార్వతి టీచర్

**హనుమాన్ జంక్షన్, మే 8 (వార్తాప్రభ) :** వీరవల్లి హైస్కూల్ లో పదవీ విరమణ చేయనున్న సోషల్ టీచర్ ఆబోతుల పార్వతి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విద్యాభివృద్ధికి చేయుచున్న కృషికి ఆమె వంతుగా 50,000 రూపాయల విరాళాన్ని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.రమణ గోపాల్ ద్వారా గురువారం అందించారు. పెరికీడు వంతెన గ్రామానికి చెందిన పార్వతి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల స్పందించారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో అభినందన సభ జరిగింది. ఆమెకు హనుమాన్ జంక్షన్ శాఖ తరపున శాలువా, మెమెంటో,డైరెక్టరీ అందచేయమని రమణ గోపాల్ కి అందించారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు,వేగిరెడ్డి సూర్యనారాయణ,కొట్నాని రామచద్రారావు, బాణాల నరసింహారావు, వీరవల్లి విశ్రాంతి ఉపాధ్యాయులు ఏవీ కృష్ణారావు, ఉపాధ్యాయులు గోవర్ధన్ రావు, ఏలూరు కెనరా బ్యాంక్ మేనేజర్ కూనపరెడ్డి శ్రీనివాసరావు ,వడ్డి రాజేశ్వరరావు, చక్కా సుబ్బారావు, పి వి ఎస్ చలం, మరీదు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. సభ్యులందరూ పార్వతి దాతృత్వానికి అభినందనలు తెలియజేశారు.



## నియోజకవర్గ పరిధిలో అంగన్వాడీ కార్యకర్త సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి - సీడీపీఓ సముద్ర వేణి



**కృత్తివెన్ను ,మే 8 (వార్తాప్రభ) :** నియోజకవర్గ పరిధిలో గల కృత్తివెన్ను బంటుమిల్లి మరియు పెడన మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తల సహాయకురాళ్ల పోస్టులకు అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థులు ఐసిడిఎస్ ప్రాజెక్టు బంటుమిల్లి కార్యాలయం నకు స్వయంగా వచ్చి దరఖాస్తులు పూర్తిచేసి తమకు అందించాల్సిందిగా సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అధికారిణి సముద్ర వేణి ఒక ప్రకటనలో తెలిపారు. కృత్తివెన్ను మండలానికి గాను కృత్తివెన్ను హెచ్ డబ్ల్యు లో అంగన్వాడి కార్యకర్త ఒక పోస్టు ఖాళీగా ఉన్నదనీ ఏటి పవర్ లక్ష్మీపురం లాకు చిన్న గొల్లపాలెం మాట్లం ఎస్ నగర్ ఈ నాలుగు గ్రామాలలో అంగన్వాడీ సహాయకురాళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. బంటుమిల్లి మండలంలో అర్తమూరు వన్ చిన్న తుమ్మిడి గ్రామాలలో అంగన్వాడి సహాయకురాళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు పెడన మున్సిపాలిటీ పరిధిలో ఈస్ట్ తెలుగు పాలెం నార్త్ బ్రహ్మపురం తోటమూల హెచ్ సి సెంటర్లలో అంగన్వాడి సహాయకురాళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు అంగన్వాడీ కార్యకర్త మరియు సహాయకురాలు పోస్టునకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని సంబంధిత ధ్రువీకరణ పత్రం జతపరచాలని 2024 జూలై నెల ఒకటో తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండి ఉండి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటోలు జతపరచాలని లేటెస్ట్ నివాస ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని ఎస్సీ ఎస్టీ మరియు బీసీ అభ్యర్థులు లేటెస్ట్ కుల ధ్రువీకరణ పత్రం జతపరచాలని... ఇట్టి అర్హతలు కలిగిన అభ్యర్థులు అన్ని ధ్రువపత్రములపై గజిటెడ్ ఆఫీసర్ చే అటేస్టేషన్ చేయించి రెండు సెట్ లను ఐసిడిఎస్ ప్రాజెక్టు బంటుమిల్లి కార్యాలయంలో మే నెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అంద చేయాల్సిందిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి సముద్ర వేణి తెలిపారు.

## మాక్ డ్రిల్ నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది



**నందిగామ,మే 8 (వార్తాప్రభ) :** దేశంలో ప్రస్తుతం ఉన్నటువంటి యుద్ధ వాతావరణం వచ్చినప్పుడు కులం, మతం,ప్రాంతం,వర్గ భేదాలను పక్కన పెట్టి మనమందరం భారతీయులుగా ఒకటిగా నిలవాలని దేవినేని వెంకట రమణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలతో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరిండెంట్ డి వెంకటేశ్వరరావు ఆర్ఎంఓ డాక్టర్ రమేష్, డాక్టర్ మౌనిష్,డాక్టర్ సంపత్,హెడ్ సిస్టర్ సూర్యవతి,హాస్పిటల్ సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డా. కొల్లూరి కి మరో అరుదైన గౌరవం భారతదేశ మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డు కు ఎంపిక !



**పెడన,మే 8 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరొక అరుదైన గౌరవం లభించింది. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) సంస్థ స్థాపించి ఐదు వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాలలో ప్రతిభ చూపిన వ్యక్తులను గుర్తించి వారికి భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డు ను అందజేసి తగిన సత్కారం చేయనున్నారు. దీనిలో భాగంగా సేవా రంగంలో నిస్వార్థ సేవలు అందించిన పెడనకు చెందిన డా. కొల్లూరి చిన్నాను భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డుకు సెలెక్టెడ్ కమిటీ వారు ఎంపిక చేశారు. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీజేయు వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జ్ఞాని జైల్ సింగ్ అవార్డును అందుకోనున్నారు డా. కొల్లూరి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన ప్రతినిధులతో పాటు పలువురు పుర ప్రముఖులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పలువురు డా. కొల్లూరి కి అభినందనలు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల

- అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి... సీడీపీఓ గ్లోరీ



**పెడన,మే 8 (వార్తాప్రభ) :** అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్) సీడీపీఓ కే గ్లోరీ ఈ మే రకు వివరాలను గురు వారం వార్తప్రభ ప్రతినిధికి తెలిపారు. ఐసిడిఎస్ మచిలీపట్నం ప్రాజెక్టు పరిధిలోని పెడన నియోజకవర్గం గూడూరు బందరు మండలాల తో పాటు పురపాలక సంఘంలో మొత్తం ఎనిమిది పోస్టులను భర్తీ చేయనున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడి సహాయకురాలు పోస్టులను అర్హులైన వారితో భర్తీ చేయనున్నట్లు గ్లోరీ తెలిపారు. గూడూరు మండలానికి సంబంధించి ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులకు సంబంధించి రోస్టర్ పాయింట్లు ఇలా ఉన్నాయి. పొట్లేలుగుంటలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు(బీసీ బి) తో పాటు కప్పలదొడ్డి 2 లో సహాయకురాలు (బీసీ బి )కంకటావ వన్ 1 (ఓసి) లో సహాయకురాలు కంకటావ 2 (ఎస్ సి) లో సహాయకురాలు చిట్టి గూడూరు( బీసీ డి )లో సహాయకురాలు ఆకుమర్రు 1(బీసీ బి) లో సహాయకురాలు అలాగే బందరు పురపాలక సంఘం రుస్తుంబాద(ఓసి )లో సహాయకురాలు బందరు మండలం ఎస్ఎన్ పురం (ఎస్సి) లో సహాయకురాలి పోస్టు ఖాళీ గా వుంది. ఈనెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను బందరు కార్యాలయంలో చివరి రోజు సాయంత్రం లోపు అందజేయవలసి ఉంటుంది. 21 సంవత్సరాలు పూర్తి అయి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి. పదవ తరగతి పాసైన వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు లేటెస్ట్ కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలి.

## అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ ఫౌండేషన్ సాయం




**అమలాపురం,మే 8 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఠానేలంక శివారు బలుసుల్లంకలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో మిగిలిన చిన్నం ప్రసాదరావు కుటుంబానికి గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆర్థిక సహాయాన్ని అందజేసింది. గురువారం అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మరియు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సాయం అందించారు. బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు, దుస్తులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాయం అందించిన రమణారావుకు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినిపే శ్రీను నక్కా మణికంఠ నక్కా శివ నక్కా గోవింద్ చిన్నం శ్రీను జాన్ పందిరి సుబ్బరాజు నేలపూడి సుగంధ కుమార్ నేరేడుమిల్లి శ్రీను మరియు గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన కిల్కారి సేవల అవగాహన కార్యక్రమం



**విసన్నపేట,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో తెల్ల దేవరపల్లి పీహెచ్ సి నందు కిల్కారి కార్యక్రమంపై ఆఫీసర్ రాజు ఆశ ఏఎన్ఎం ఆసుపత్రి స్టాప్ కు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ మరియు బాలింతల కొరకు ప్రవేశపెట్టిన ఆరోగ్య సమాచారాన్ని నాలుగో నెల మొదలుకొని పుట్టిన బిడ్డకు సంవత్సరం వరకు వచ్చే కాల్స్ వస్తాయని వారికి అవగాహన కల్పించాలన్నారు. 0 1 2 4 4 4 1660 మొబైల్ నుండి కాల్ వచ్చినప్పుడు సంబంధిత సమాచారాన్ని వినే విధంగా గర్భిణీ మరియు బాలింత ఆడపడుచులకు చెప్పాలన్నారు. సమాచారం మరి ఒకసారి వినాలనుకునేవారు 1 4 4 2 3 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వినేందుకు అవకాశం ఉన్నది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే శ్రీనివాసరావు డాక్టర్ కే నాగేశ్వరరావు సిహెచ్ఓఎన్ రూతుమ్మ హెచ్ ఈ ఏ శ్రీలత హెచ్ వి శివకుమారి హెచ్ ఏ జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి, మే 8(వార్తాప్రభ):**తెలంగాణా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి కాలువతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసిహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేర్లింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని అన్నారు.

## ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఈ నెల 9న తెలంగాణ జాగృతి భారీ ర్యాలీ

**పీపుల్స్ ప్లాజా నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ**

**పాల్గొననున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్ :మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో భారత సైన్యం మొదలుపెట్టిన ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఈ నెల 9వ తేదీన భారీ ర్యాలీ చేపట్టనున్నట్టు తెలంగాణ జాగృతి సంస్థ ప్రకటించింది. శుక్రవారం నాడు సాయంత్రం 6 గంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు సాగనున్న ఈ ర్యాలీకి తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వం వహించనున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆపరేషన్ సిందూర్ ను ప్రతి ఒక్కరూ బలపరచాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని తెలంగాణ జాగృతి సంస్థ విజ్ఞప్తి చేసింది. అందులో భాగంగా భారత సైన్యానికి మద్దతుగా నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజలు, యువత పెద్ద ఎత్తున తరలి రావాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చింది.

## లైసెన్సుడ్ సర్వేయర్లకు శిక్షణ దరఖాస్తులు

**ఈ నెల 17 వరకు మీ సేవా కేంద్రాల్లో స్వీకరణ**



**కామారెడ్డి, :మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగానికి సహాయపడటానికి రాష్ట్రంలో దాదాపు 5000 లైసెన్సు పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదనీ, అర్హత కలిగిన వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వార్తా పత్రికలలో నోటిఫికేషన్ జారీచేయబడిందని, ఈ నెల 5 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన సర్వేయర్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ గణితంలో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐ.టి.ఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్), బీటెక్(సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపిక చేయబడిన ఇట్టి సర్వేయర్లకు ఈ నెల 26 నుండి జూలై 26 వరకు 50 పని దినాలు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వబడుతాయని ఆ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన వారు మీ సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యువత సన్మార్గంలో నడవాలి- ఆర్టిఐ బిబిపేట

**మండల అధ్యక్షులు నాంపల్లి**



**కామారెడ్డి, :మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** యువత సన్మార్గంలో నడవాలనీ, సమాజ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ బీబీపేట మండల అధ్యక్షులు మరియు సమాజ సేవ జాతీయ అవార్డు గ్రహీత ఎం. నాంపల్లి యువతకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యువత చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, దురాలవాట్లవైపు మొగ్గుచూపవద్దని, సన్మార్గంలో నడవాలని, అన్నారు. త్వరలోనే మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో, సైబర్ క్రైమ్ నేరాల పట్ల, చెడు వ్యసనాల పట్ల, ఆర్టిఐ చట్టం పట్ల, మూఢనమ్మకాల పట్ల, విద్యాహక్కు చట్టం పైన, భారత రాజ్యాంగం కల్పించిన టువంటి, ( చట్టాలు బాధ్యతలు )వంటి అంశాల పైన, అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇట్టి అవగాహన కార్యక్రమాల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని తమ జీవితాలను బంగారు బాటలో నడిచే విధంగా తీర్చిదిద్దుకోవాలని వారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాలను చేతిలోకి తీసుకోవద్దని, రాజ్యాంగ పరిధిలోనే ప్రతి ఒక్కరం జీవించాలని, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి తీరాలని, ఇలా జరిగిన రోజే సమాజం సన్మార్గంలో నడుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఇట్టి అవగాహన కార్యక్రమాలకు ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్లను, కూడా ఆహ్వానిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్టిఐ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట!!

- రామగుండాన్ని 'ఎడ్యుకేషన్ హబ్'గా తీర్చిదిద్దుతున్నాం
- 10 కోట్లతో ఎంబిఏ భవన నిర్మాణం
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 8 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం శాతవాహన యూనివర్సిటీ గోదావరిఖని ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంబీఏ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రామగుండాన్ని 'ఎడ్యుకేషన్ హబ్'గా తీర్చిదిద్దుతున్నాం అని తెలిపారు. సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో ఎంబీఏ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పీజీ విద్యార్థులకు ప్రాథమిక అధునాతన తరగతి గదులు, సాంకేతిక శిక్షణకు అనుకూలమైన వసతులు, కాలేజీ ప్రాంగణ అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, ప్రిన్సిపల్, అధికారులు, అధ్యాపకులు, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# యువత సెల్ ఫోన్ ల మీద కాక పుస్తకాలు చదవడం అలవాటుగా మలుచుకోవాలి

**-శాసనసభ్యులు అరిక పూడి గాంధీ**




**శేరిలింగంపల్లి,మే 8 (వార్తాప్రభ):** సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని,ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలియజేశారు.అయితే, ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో మెట్రో బుక్ ఫెయిర్ జరగనున్నది.ఈ నేపథ్యంలో అరికెపూడి గాంధీ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని పేర్కొన్నారు.పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని,పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని అరికెపూడి గాంధీ అన్నారు.మియాపూర్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా,విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం.అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉంది" అని అన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు,యువత పాలుపంచుకుని బుక్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి,ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు వనం సుధాకర్,ఇస్లావత్ దశరథ్ నాయక్,స్థానిక కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- ముమ్మరంగా సాగుతున్న శిబిరాలు - క్రీడాకారుల నుండి అనూహ్య స్పందన
- సందడిగా కొనసాగుతున్న స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంప్స్
- తల్లిదండ్రులకు ఉచిత యోగ/ జుంబా డాన్స్ ఏర్పాటు చేయడంతో ప్లేయర్స్ తో పాటు పేరెంట్స్ ఉత్సాహం
- మునుపెన్నడూ లేని విధంగా ఈసారి స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులలో యువ క్రీడాకారులు జోష్ తో ....





**హైదరాబాద్, మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని స్పోర్ట్స్ స్టేడియాలతో పాటు 32 జిల్లా కేంద్రాల్లో ఈ ఉదయం నుండి ఈ శిబిరాలకు అనూహ్య స్పందన కనిపిస్తోంది రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాలలో పాల్గొంటున్న యువ క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అందజేసింది. క్రీడా సామాగ్రిని అందించడంతోపాటు ఆయా క్రీడాంశాల్లో అసిస్టెంట్ కోచులుగా వ్యవహరించే అర్హులైన సీనియర్ ప్లేయర్లకు గౌరవ వేతనం కూడా పెంచింది. దీనితో ప్రతి 20 మంది క్రీడాకారులకు ఒక కోచ్ చొప్పున వివిధ క్రీడాంశాల్లో శిక్షణ అందిస్తున్నారు. ఈ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గతంలో 2500 మంది క్రీడాకారులు నగరంలో వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనగా, ఇప్పటికే దాదాపు ఐదు వేల మంది ఈ శిబిరాల్లో పాల్గొనడానికి మంది ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంకా ప్రతిరోజు కూడా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది.

**గతం కంటే రెట్టింపు** వేసవి శిక్షణ శిబిరాలు ఏదో మొక్కుబడిగా నామమాత్రంగా నిర్వహించకుండా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అందుబాటులోకి తీసుకురావడం పిల్లలతో పాటు పేరెంట్స్ ను కూడా క్యాంపులలో భాగస్వామ్యం చేయడం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం అలాగే రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత ఈ మధ్య విరివిగా ప్రచారం చేయడం మొదలైన అంశాలను కలిపి ఈసారి గతం కంటే రెట్టింపైన స్పందన, ఉత్సాహం లభిస్తోంది.

**సందడిగా స్టేడియాలు** ఈ సంవత్సరం జంట నగరాల స్టేడియంలో ప్రయోగాత్మకంగా ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనే విద్యార్థుల తల్లిదండ్రులకు యోగా మరియు జుంబా డాన్స్ ఉచితంగాకార్యక్రమాలు ఏర్పాటు చేస్తుండడం తో పిల్లలతో పాటు తల్లిదండ్రులు పాల్గొనడంతో స్టేడియాల్లో సందడి కనిపిస్తుంది . శిబిరాల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని రకాల మెడికల్ సదుపాయాలు మరియు మంచినీటి వసతి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేయడంతో ఈ సంవత్సరం ఈ క్యాంప్స్ కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఛాంపియన్ లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా... సమ్మర్ కోచింగ్ క్యాంపు కేవలం టైంపాస్ కి మాత్రమే కాకుండా ఈ క్యాంపు లలో మంచి ప్రతిభ కన పరిచిన విద్యార్థినీ విద్యార్థుల సమాచారాన్ని సంక్షిప్తం చేసి ఆన్లైన్లో వారు నమోదు చేసుకున్న వివరాల ద్వారా ఆయా క్రీడా పోటీల సందర్భంగా ఆసక్తి ఉన్నవారిని ఆయా క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా స్పోర్ట్స్ స్కూల్ అకాడమీల సెలక్షన్ల సందర్భంగావారికి సమాచారం ఇవ్వాలని స్పోర్ట్స్ అథారిటీ అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా ఏడాది పొడుగునా ఏదైనా కార్యక్రమాలు నిర్వహిస్తే వారిని అందులో భాగస్వామ్యం చేసే విధంగా ఆలోచనలు చేస్తున్నారు. కేవలం సరదా కోసం సమ్మర్ క్యాంపులు లో పాల్గొనడమే కాకుండా అభవిష్యత్తు ఛాంపియన్లను తీర్చిదిద్దే విధంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది

# సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల, మే 8 (వార్తాప్రభ)** జిల్లాలో మే 13న సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల నిమిత్తం మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు జరిగే టీజీ పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాస్తున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి టివి కేమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని అన్నారు.పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు అవసరమైన రూట్ లలో బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు .ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ చంద్రయ్య,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సెస్, ఆర్.టి.సి, విద్యా, మున్సిపల్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ప్రజా సమస్యలను నూతన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళిన కార్పొరేటర్



**శేరిలింగంపల్లి,మే 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా నియమింపబడిన హేమంత్ భోర్కడే ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,అసంపూర్ణంగా ఉన్న పనులను తక్షణమే పునఃప్రారంభించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాలని కమిషనర్ ని కోరారు.ముఖ్యంగా చెరువుల అభివృద్ధి, పార్కుల నిర్వహణ,రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరచడంలో సమన్వయంతో పనిచేయాలని కోరుతూ,అభివృద్ధి పట్ల సంకల్పంతో ముందుకెళ్లే దిశగా కమిషనర్ తో పరస్పర సహకారం కొనసాగించాలని పేర్కొన్నారు.

## పాక్ లోని ఉగ్రవాదులను ఏరీ పారేయాలి.

**-బారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,మే 8 (వార్తాప్రభ):**ఆపరేషన్ సిందూర్ విజయవంత మైనందుకు ఆనందంగా ఉందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్‌కు ఆపరేషన్ సింధూర్‌తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు,వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెన్నంటే మేము ఉంటామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.పెహల్గామ్ లో పాక్ చేసిన ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి జవాబును ఇచ్చిందన్నారు.మరిన్ని ఉగ్రస్థావరాలను సైతం పాక్ లో లేకుండా భారత్ చేయాలని కేంద్రాన్ని కోరారు.పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. పుల్వామా,ఉరి ఘటనలు మరిచిపోలేనివన్నారు.పర్యాటకులను టార్గెట్ చేసి పెహల్గామ్ లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు.పాక్ లోని ఉగ్రవాదులను ఏరిపారేయాలని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కేంద్రాన్ని కోరారు.ఆపరేషన్ సిందూర్ తో ఆగిపోవద్దన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు.దేశం లోనూ ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కార్మికులకు సేవలు అందించడంలో మరింత గా కృషిచేయాలి

***- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్***



**కూకట్ పల్లి మే 8 (వార్తాప్రభ):**ఐఎన్టీయుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరి ప్రసాద్ నాయుడు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 25 సంవత్సరాలుగా చేసిన కృషికి గాను టిపిసిసి నుంచి కార్మిక శక్తి అవార్డు వరించిన సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ చౌదరి, వెంకట్ మరియు వాసు తదితరులు పాల్గొన్నారు.

## సురేపల్లి సుజాతను అరెస్టు చేయాలి

**కరీంనగర్, మే 8 (వార్తాప్రభ)** ఆపరేషన్ సిందూర్ పై అనుచిత పోస్ట్ పెట్టిన శతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేపల్లి సుజాతను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అధికారులకు బీజేపీ నేతలు పిర్యాదు చేసారు.

# ఎడిటోరియల్

## బాబు పాటనే అందుకుంటున్న జగన్...నమ్మొచ్చా ?

అధినాయకులు ఎపుడూ అధికారంలో ఉన్నపుడు మారేది ఉండదు. వారికి అంతా పవర్ కనిపిస్తూ ఉంటుంది. ఒకసారి ఓటమి పాలు అయితే అపుడు వాస్తవం అర్థం అవుతుంది. అలా నేను మారిన మనిషిని అంటారు. అయితే గతంలో ఆయా నాయకుల తీరు వైఖరిని చూసిన క్యాడర్ అంత తొందరగా నమ్ముతుందా అన్నదే చర్చ. నిజానికి చూస్తే రాజకీయాల్లో ఉన్నవారు ఎప్పటికప్పుడు మారుతూ ఉండాలి. తమ తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలి. లేకపోతే వారి రాజకీయం పండదు. ఇక చంద్రబాబు అయితే ఓటమి చెందిన సందర్భాలలో తాను మారానని చెబుతూంటారు. నన్ను అర్థం చేసుకోండి అని కూడా అందరికీ కోరుతారు. అలా బాబు తన రాజకీయ జీవితంలో మూడు సార్లు విపక్షంలో ఉన్నారు ఆ సమయంలో పార్టీ నాయకులకు ఆయన తాను మారాను అని చెబుతూ వచ్చారు. అయితే బాబు మాటలను అటు పార్టీ జనాలు ఇటు సాధర జనాలు గట్టిగా నమ్మారు కాబట్టే ఆయన నాలుగవ సారి కూడా సీఎం కాగలిగారు. అయితే అధికారంలోకి వచ్చిన ప్రతీసారి బాబు ఏ మేరకు మారారు అన్నది కూడా వారికే తెలుసు. ఆ వివరాల్లోకి పోవాల్సిన అవసరం అయితే లేదు కానీ ఇపుడు బాబు పాటనే జగన్ అందుకుంటున్నారు. ఇది తప్పు కాదు మరి. జగన్ ఇపుడు విపక్షంలో ఉన్నారు. అందువల్ల ఆయన తన గురించి కూడా చెప్పుకోవాల్సి ఉంది. తరచూ పార్టీ మీటింగ్స్ లో జగన్ తాను మారానని అని చెబుతూ వస్తున్నారు. అధికారంలో వైసీపీ ఉన్నపుడు కొన్ని తప్పులు జరిగాయని ఆయన ప్రత్యేకంగా చెప్పకుండానే అంగీకరిస్తున్నారు. ఇక మీదట పార్టీ వారికి పెద్ద పీట వేస్తాను అని ఆయన గట్టిగా చెబుతున్నారు. ఈసారి వైసీపీ గెలిస్తే పార్టీ క్యాడర్ కే అగ్ర తాంబూలం అని అంటున్నారు. జగన్ అధికారంలో ఉన్నపుడు వాలంటీర్ల వ్యవస్థను తీసుకుని రావడం వల్ల క్యాడర్ పార్టీలో ఏమీ కాకుండా పోయింది. ఇక నేరుగా నగదు బదిలీ పథకాన్ని అమలు చేయడం వల్ల కూడా పార్టీలో ఎమ్మెల్యే స్థాయి నుంచి కీలక నాయకులకు జనంతో కనెక్షన్ కట్ అయింది. దానికి తోడు చాలా చోట్ల భూ కబ్జాలు ఇసుక లిక్కర్ వంటి వాటిలో ఇష్టం వచ్చినట్లుగా కొందరు నేతలు చేసిన అవినీతి వీటితో పాటుగా వైసీపీ ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాల ఫలితంగా మధ్యతరగతి ఉన్నత వర్గాలు దూరం కావడం జరిగాయి. ఇపుడు జగన్ విపక్షంలో ఉన్నారు. దాంతో ఆయనకు అన్నీ అర్థం అవుతున్నాయి. ఆయన పార్టీలో ప్రతీ ఒక్కరికీ తాను అందుబాటులో ఉంటాను అని చెబుతున్నారు నాతో నేరుగా ఏ సమస్య అయినా చెప్పండి అని పార్లమెంటరీ పార్టీ పరిశీలకులను జగన్ కోరారు. నాతో చెప్పుకునే చనువు మీ అందరికీ ఉందని ఆయన అంటున్నారు. ఈ పార్టీ మనది అంతా కలసి పనిచేసి సమిష్టిగా కృషి చేసి మరోసారి అధికారంలోకి తీసుకుని వద్దామని జగన్ చెబుతున్నారు. పార్టీలో అందరికీ ప్రాధాన్యత ఉంటుందని అంటూనే అధికారంలోకి వైసీపీ వస్తే పార్టీ ఫస్ట్ అని కూడా జగన్ స్పష్టంగా చెబుతున్నారు. ఇలా జగన్ పార్టీ నేతలకు తాను మారిన సంగతిని వివరిస్తున్నారు. వారు కూడా జగన్ మారితే చాలు అని చూస్తున్నారు.

## అయ్యా పాన్ ఇండియా హీరోల్లారా... నటుల్లారా..వెండి తెరపై కాదు
# నిజజీవితంలో హీరోలుగా నిలవండి

- ఆపరేషన్ సింధూర్ విజయాన్ని మెచ్చుకోవడంకాదు
- మచ్చుకైనా భారతీయ భావాన్ని చాటుకోండి
- ఆపరేషన్ సింధూర్ లో వాడిన క్షిపణి ఖర్చుల్లో భాగస్వాములు కండి
- భారత రక్షణ శాఖ కు ఆర్థిక దన్నుగా నజరాలు ప్రకటించండి

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అభిమాన హీరోలు వెండితెరపై విలన్స్ తో పోరాటం చేస్తుంటే థియేటర్ లోని ప్రేక్షకులు ఆ పోరాటంలో హీరో స్థానంలో తామున్నట్టుగా ...లేదా తమ అభిమాన హీరో నిజంగా ఫైట్స్ చేస్తున్నట్టుగా పూనకం వచ్చినట్టు వూగిపోతారు.ఇది నటనే అని ఆ హీరో నిజజీవితంలో హీరో కాదని తెలిసినా పిచ్చి అభిమానులు చప్పట్లు ఈలలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. ఇప్పుడు భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడులకు పాల్పడి పహాల్గాం సంఘటనకు ప్రతీకారం తీర్చుకొన్న దరిమిలా సినిమా హాల్లో ప్రేక్షకుల్లా చప్పట్లు కొట్టడం కాదు మీలో ఉన్న దేశభక్తి నిరూపించుకోవాలి. మేమంతా మీవెంటే! అంటూ దినపత్రికలకు స్టేట్మెంట్ ఇవ్వడానికి ముందు దేశానికి మీ వంతుగా ఏం చేయాలో ఆలోచించండి.'ఆపరేషన్ సిందూర్"పై సినీతారల ప్రశంసలు జల్లులు కురిపించారు.పహల్గాంలో ప్రకృతి ఒడిలో కుటుంబంతో కలిసి గడుపుతున్న ఎంతో మందిపర్యాటకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రమూకలకు దీటైన జవాబి చ్చారు మన దేశ సైనికులు. ఇటీవలే కశ్మీర్ లో జరిగిన ఈ ఉగ్రదాడికిప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని 9 ఉగ్రస్థావరాలపైమెరుపుదాడి చేసిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై పలువురు సినీతారలు స్పందిస్తూ మేమంతా మీ వెంటే ఉంటామంటూ సామాజిక మాధ్యమాల వేదికగా హర్షం వ్యక్తం చేశారు. "యోధుడి యుద్ధం మొదలైంది.. 'జై హింద్', 'జై భారత్" అంటూ చిరంజీవి, అల్లు అర్జున్, నాని తదితర సినీ ప్రముఖులు భారత సైన్యంపై ప్రశంసలు కురిపించారు అంతా బాగానే ఉంది. మెగాస్టార్ చిరంజీవి గతంలో కేంద్ర మంత్రి పదవి అనుభవించారు. మరి ఆయన భారతీయత చాటుకున్నారా..? మెగా కుటుంభం దేశం కోసం ఏ త్యాగం చేసింది. కోట్లాది రూపాయలు ఆస్తుల కూడగట్టుకొన్న ఆ కుటుంభం భారత రక్షణ శాఖ కి కోట్లాది రూపాయలు విరాళంగా ప్రకటించవచ్చి ఆ దిశగా ఎందుకు ఆలోచించరు. తగిన న్యాయం జరిగింది మేరా భారత్ మహాన్ సైనికులకుసెల్యూట్ అంటున్న ప్రిన్స్ మహేశ్ బాబు, మన భారత సైన్యంభద్రత బలం కోసంప్రార్థిస్తున్నా. జై హింద్ అంటూ జూనియర్ ఎన్టీఆర్ ప్రకటించారు.యోధుడి యుద్ధం మొదలైంది. లక్ష్యం పూర్తయ్యేవరకూ ఈ యుద్ధం ఆగదు. దేశం మొత్తం మీ వెంటనిలుస్తుందని సూపర్ స్టార్ రజనీకాంత్ సూపర్ స్టేట్మెంట్ ఇచ్చారు."""మేము సింధూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాదు.. మా సంకల్పానికి చిహ్నంగా కూడా ఉపయోగిస్తాం. మాకుఎన్ని సవాళ్లు ఎదురైనా.. నిర్భయంగా,గతం కంటే బలంగా వస్తాం. భారత సైన్యం, వైమానిక దళం, బీఎస్ఎఫ్ నిప్రతి ధైర్యవంతుడికి వందనాలు. మీఅందరి ధైర్యం మా గర్వాన్ని మరింతపెంచుతుంది. మిమ్మల్ని చూసి దేశమంతాగర్విస్తోంది. జై హింద్""" అంటూ మోహన్ లాల్ తన సందేశం ఇచ్చారు. "సాయుధ దళాలు ఒక్కటైన వేళ గర్వంగాఉంది. భారత ప్రభుత్వంతీసుకున్న వ్యూహాత్మకసైనిక చర్యను అభినందిస్తున్నా" అంటూకమలహాసన్ కూడా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. "పహల్గాం ఉగ్రదాడికి సమాధానం 'ఆపరేషన్ సిందూర్.జై హింద్' అంటూ నటరత్న సీనియర్ ఎన్టీఆర్ మనవడు కల్యాణ్ రామ్ అన్నారు. యువతను తన నటనతో ఉర్రుతలూరించిన విజయ్ దేవరకొండ కూడా "ప్రజల భద్రత కోసం ప్రార్థిద్దాం. ఉగ్రవాదం, దాడులు అనే పదాలులేకుండా ప్రజలు ప్రశాంతమైన జీవి తాలను గడిపే రోజు కోసం ఎదురుచూస్తున్నా. జై హింద్" అంటూ ముందుకు వచ్చారు. అంతా బాగానే ఉంది. ఉత్తుత్తి స్టేట్మెంట్ ఇస్తున్న సినిమా నటులు కొందరు తాము పాన్ ఇండియా నటులుగా ముద్ర వేసుకొని మరీ మరీ ప్రచారం చేసుకున్న వారు ఎందరో ఉన్నారు. అస్సలు వీరంతా భారతీయులుగా భారత దేశానికి గర్వంగా చెప్పుకునే ఏదైనా మంచి పనులు చేశారా... ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొంతమంది సినిమా నటులు, నిర్మాతలు ఆదాయపు పన్ను ఎగవేత కేసుల్లో దర్యాప్తులో ఎదుర్కొంటున్నారు. నేడు భారత దేశం పాకిస్థాన్ ఉగ్రవాదులు పై దాడులు సంఘటన లో కోట్లాది రూపాయల ఆయుధాలు ఘణంగా పెట్టింది. పహాల్గాం సంఘటన లో 26 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకొన్న ఉగ్రవాదుల పీచమనిచింది. ఏ దేశమైన శత్రు దేశాలపై యుద్ధం చేయడమంటే తొలిత తమ ఆర్థిక పరిస్థితులు కొల్లగొట్టుకొన్నట్టే...అలాంటి పరిస్థితి లెక్కచేయకుండా భారత ప్రధాని నరేంద్ర మోడీ సైన్యాధికారులకు సర్వ స్వతంత్ర నిర్ణయాల హక్కులు ఇవ్వడం పట్ల ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసేలా చేశారు. యుద్ధం చేసి విజయం సాధించిన తరువాత ఆ యుద్ధ వీరులను, దేశాన్ని పాలించే పాలకులను మెచ్చుకోవడం తిండికి గింజలు లేని, పాదరక్షలు లేని బాటసారులకు కూడా చేసేపనే...అంత్యం సంపన్న రంగాల్లో సినిమా రంగం కూడా పెద్దపీట వేసుకొంది. చదువరులు ,అక్షర జ్ఞానం లేని వారు,అన్ని వర్గాలను ప్రేరేపించే సత్తా ఒక్క సినిమా రంగానికే ఉంది. అందుకే మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎన్టీఆర్, ఏఎన్నార్,జామున, సావిత్రి, తదితరులు ప్రజల కోసం విరాళాలు సేకరించిన సంఘటన రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చి పోలేరు. అలాగే మన రాష్ట్రంలో తెలుగు సినిమా రంగం ముందుకు వచ్చి దేశ రక్షణ శాఖ కోసం కోట్లాది రూపాయలు విరాళాలు ప్రకటించి మీ మీ దేశభక్తి చాటుకోవాల్సిన బాధ్యత భుజాన వేసుకోవాలి అప్పుడే """ఆపరేషన్ సింధూర్"" విజయం పై వాళ్లు ఇచ్చిన స్టేట్మెంట్స్ కి పరిపూర్ణత చేకూరుతుంది. తెరపై హీరోలు కాదు నిజజీవితంలో హీరోలు అనిపించు కోవాలి.

# రక్తదానంతో ప్రాణదానం సాధ్యం

- ప్రతి ఒక్కరూ రక్త దానం పై అవగాహన కలిగిన ఉండాలి
- కే బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణవేణి





**విజయవాడ పశ్చిమ మే 8 :- (వార్తా ప్రభ ప్రతినిధి )** రక్తదానంతో ప్రాణదానం సాధ్యమవుతుందని, అటువంటి రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నగరంలోని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి చెప్పారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా కేబీఎన్ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయవాడ బ్రాంచ్ బ్లడ్ బ్యాంక్‌లో 12 మంది విద్యార్థులు గురువారం రక్తదానం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మానవతా విలువలు ప్రోత్సహించడంలో రెడ్ క్రాస్ సొసైటీ సంస్థలు చేస్తున్న సేవలు అనిర్వచనీయం అన్నారు. ప్రతి ఏడాది వందలాదిగా విద్యార్థులు తమ కళాశాల నుంచి రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ కే పి వి వి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి. నారాయణ రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న మానవతా సేవలను అభినందించారు. కేబీఎన్ కళాశాల తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తుందన్నారు.రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ బి బి ఎస్ కుమార్, కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పిఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డాక్టర్ రామకృష్ణ విద్యార్థుల విలువైన సేవను అభినందించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు ఎం.శాంతిబాబు,పి. గౌతమీదేవి, కెబిఎన్ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్. సాంబశివరావు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విజయవాడ టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో టౌన్ వెల్డింగ్ కమిటీతో మొదటి సమావేశం నిర్వహించారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పడిన టౌన్ వెండింగ్ కమిటీలో 19 మంది సభ్యులతో చైర్మన్గా ఉన్న కమిషనర్ ఈ సమావేశంలో వీధి వ్యాపారస్తులకు ఉండే సమస్యలు, ఈ కమిటీ ద్వారా తెలియపరచాలని అన్నారు. ఈ సమావేశంలో విధి వ్యాపారస్తులకు ఐడి కార్డులు జారీ చేయాలని, వ్యాపారం చేసే ప్రతి వీధి వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ ఉండాలని చర్చించారు. వీధి వ్యాపారస్తులు మూడు జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని రెడ్ జోన్, గ్రీన్ జోన్, అంబర్ జోన్ వంటి మూడు జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని అయితే రెడ్ జోన్, గ్రీన్ జోన్, అంబర్ జోన్ లో ఏ ఏ ప్రాంతాలు రావాలో వాటిని ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ద్వారా అధికారులు పరిశీలించి కమిటీ ముందుకు నివేదిక సమర్పించాలని తెలిపారు. 2018 లో చేసిన సర్వే ప్రకారం 17 వేల వీధి విక్రయదారులు ఉన్నారని, మళ్లీ సర్వే చేసి ప్రస్తుతం ఉన్న వీధివిక్రయదారులను తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ వండర్స్ యాక్ట్ ప్రకారం వారికి విజయవాడ నగరపాలక సంస్థ తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా కమిటీ ద్వారా జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ శర్వాణి మూర్తి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ప్రియాంక, వీధి విక్రయ దారులు మారుతీ రావు, శ్రీనివాస్, షబ్బీర్, బాలకృష్ణ, జగన్మోహన్, రత్నకుమారి, నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## నెర్నూరులో రీ సర్వేను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్



**చేజర్ల మే 08 (వార్తాప్రభ)** మండలంలోని నెర్నూరు గ్రామంలో ఇటీవల రీసర్వే పది రోజుల నుంచి జరుగుతున్న నేపథ్యంలో నెర్నూరు గ్రామాన్ని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్ గురువారం రీసర్వేని పరిశీలించడం జరిగినది.ఈ రీసర్వే పై మండల రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేయడమైనది.రైతులను దగ్గర పెట్టుకుని పారదర్శకంగా రీసర్వే చేయాలని అధికారులకు సూచించడం జరిగినది. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా రీ సర్వే జరగాలని సూచించారు.ఈ కార్యక్రమము నందు జాయింట్ కలెక్టర్ తో పాటు ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ అధికారి పావని అలాగే చేజర్ల మండల తహశీల్దారు బి.మురళి ఆర్ఐ వెంకటేశ్వర్లు మరియు మండల సర్వేయర్ రాధాకృష్ణ గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ కనెక్ట్ ద్వారా విదేశీ విద్య.
### ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు, మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** ఏలూరు నగరంలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు స్టడీ కనెక్ట్ ద్వారా విదేశీ విద్యను పొందే అవకాశం ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు నగరంలో ఈరోజు కొత్త బస్టాండ్ పక్కనే ఉన్న అపార్ట్మెంట్లో స్టడీ కనెక్ట్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో స్టడీ కనెక్ట్ సెంటర్లో ఏలూరు నగరముతో కలిపి ఏడు సెంటర్లు ఉన్నాయని తెలిపారు. గత 20 సంవత్సరాల అనుభవంతో విద్యార్థులకు విదేశాల్లో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా తగిన ప్రోత్సాహక సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టడీ కనెక్ట్ నిర్వాహకులు రవి, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నిమ్మకాయల సంఘం మాజీ చైర్మన్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడి సహాయకుల పోస్ట్ కు నోటిఫికేషన్

**కంకిపాడు మే 8 (వార్తా ప్రభ, ప్రతినిధి)**అంగనవాడి సహాయకుల పోస్టుకు ప్రభుత్వం వారు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ అన్నామని తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ కంకిపాడు మండలం పరిధిలోని ఉప్పులూరు అంగన్వాడి కేంద్రానికి అంగన్వాడి సహాయకరాలు పోస్ట్ కి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత అదే గ్రామానికి చెందిన బి .సి .ఏ మహిళ , దరఖాస్తు ఫారం ను పూర్తి చేసి పూర్తి చేసి మే 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మండల కేంద్రమైన కంకిపాడులను ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలు కోసం కార్యాలయంకు వచ్చి సంప్రదించాలని తెలిపారు.

# అమ్మ ఇంట సర్వస్వం!




అమ్మ ప్రేమకు లేదు
సరైన కొలమానం
వట్టి మాటలు కాదు
అక్షరాలది నిజం!
ఎవరెస్టు శిఖరంలా
అమ్మలోని త్యాగం
సువిశాల గగనంలా
ఆమెకుంది సహనం
ఇంటిలోన దీపం
కంటిలోన రూపం
అమ్మ కదా దేవత
ఆమెకుంది బాధ్యత
ఆమె లేని సదనం
శిథిలమైన భవనం
తలపించు శ్మశానం
విలపించు కుటుంబం

**గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
, ఎమ్మిగనూరు,
సెల్: 9866414580

## మాజీ సర్పంచ్ మానం గురవయ్యను పరామర్శించిన దారపనేని



**కనిగిరి మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తుర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం గురవయ్యను గురువారం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన గురవయ్య విజయవాడలోని కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి వచ్చారు. దారపనేని, మానం గురవయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై సమాచారం అడిగి తెలుసుకుని ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు.మిరియం సుబ్బరాయుడు, దారపనేని నరసింహారావు, మానం వెంగళరావు, బొడ్డు రవి, నాగం నాగరాజు తదితరులు మానం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## విజయేశ్వర స్వామి ఆలయంలో అత్యంత ఘనంగా శాంతి కళ్యాణమహోత్సవం




**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాతబస్తీ ఇంద్రకీలాద్రి సమీపంలో లో ఉన్న శ్రీ విజయేశ్వర స్వామి వారి దేవసానంలో గురువారం ఉదయం శాంతి కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. దేవస్థానం ఈవో కె వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ అర్చక స్వాములు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామివారి సన్నిధిలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అర్చక స్వాములు స్వామివారిని అమ్మవార్లను ఉత్సవమూర్తులను ఒక ప్రత్యేక వేదికపై ఉంచారు. ఉభయ దాతలను స్వామి వారు ముందు కూర్చోబెట్టి అత్యంత నియమనిష్టలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారికి నివేదించిన మహా ప్రసాదాన్ని ఉభయ దాతలు,భక్తులకు., అన్న ప్రసాదంగా పంపిణీ చేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలోఅత్యంత వైభవంగా జీవధ్వజస్తంభ ప్రతిష్ఠ



**చెరుకుపల్లి మండలం మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా అరుంబాక పంచాయతీ పరిధిలో గల కామినేని వారి పాలెం లో వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో జీవద్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అనంతరం 16 రోజుల పండగ అత్యంత వైభవోపేతంగా జరిగింది. గురువారం విఘ్నేశ్వర పూజ పుణ్యాహవచనం అభిషేకం హోమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమం స్వర్ణ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పొన్నపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో అత్యంత వైభవపేతంగా సంప్రదాయం ప్రకారం జరిగింది. ఈ కార్యక్రమంలో కామినేని వారి పాలెం గ్రామ ప్రజలు భక్త బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కామినేని వారి పాలెం లో కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర 16 రోజుల పండుగ సందర్భంగా పొన్నపల్లి సత్యనారాయణకు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేశారు

## జ్ఞానేశ్వరి కి డాక్టరేట్ ప్రధాన చేసిన వీసీ



**మచిలీపట్నం మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** కృష్ణా విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం లో కాంట్రాక్ట్ సహాయ ఆచార్యులు గా పనిచేస్తున్న పెడసనగంటి జ్ఞానేశ్వరి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ పొందారు. గృహ ఆర్థిక మరియు పెట్టుబడి నిర్ణయాలు – కృష్ణా జిల్లా లోని నమూనా కుటుంబాలలో ఆర్థిక మరియు పెట్టుబడి నమూనాలలో వైవిధ్యాన్ని కొలిచే అధ్యయనం పై సమర్పించిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎస్ రజనీ పర్యవేక్షణలో పి జ్ఞానేశ్వరి పరిశోధనా గ్రంథాన్ని సమర్పించడం జరిగింది. డాక్టరేట్ సాధించిన జ్ఞానేశ్వరి ని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ, మేనేజ్మెంట్ విభాగం విభాగ అధిపతి డా. ఎం శ్రావణి పలువురు ఆచార్యులు అభినందించారు.

# ఎమ్మెల్యే జగన్ కి సవాల్ విసిరిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

● రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ పై 24 గంటల్లో జగన్ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని డిమాండ్ ● లిక్కర్ స్కామ్ పై సిబిఐ ఎంక్వైయిరీ కోరుతూ లేఖ రాసిన ఎంపి కేశినేని శివనాథ్ ● లిక్కర్ స్కామ్ ని డైవర్ట్ చేయటానికి జగన్ అండ్ బ్యాచ్ హైదరాబాద్ లో ప్రణాళికలు ● జగన్ ప్రభుత్వంలోనే జరిగిన భారీ లిక్కర్ స్కామ్ ● గత ఆరేళ్లుగా విజయవాడ ఎంపిగా చేసిన ఓ వ్యక్తి జగన్ దగ్గర పాలేరుగా చేరాడు ● జగన్ ఆలోచనలను అమలు చేస్తున్న పాలేరు ● దుబాయ్, అమెరికాలో రెండు కంపెనీల ద్వారా డబ్బు తరలించినట్లువచ్చిన వార్తల్ని నిగ్గు తేల్చాలి

**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జగన్ పాలనలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ నుంచి దృష్టి మరల్చేందుకు జగన్ తో పాటు అక్కడ చేరిన విజయవాడ పాలేరు కలిసి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాదు పది రోజుల క్రితం హైదరాబాద్ లో జగన్ పాలేరు తో పాటు మరో నలుగురు కలిసి డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు, తనపై బురద చల్లేందుకు వ్యూహారచన చేశారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్ లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) ఈ రెండు కంపెనీలు ద్వారా డబ్బులు తరలించినట్లు జగన్ తోపాటు ఆయన పాలేరు ఆరోపించారు. అందుకే ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీదవున్నాయో...ఎక్కడ వున్నాయో తెల్చటంతో పాటు లిక్కర్ స్కామ్ సూత్ర దారులెవ్వరో కనిపెట్టేందుకు సిబిఐ విచారణ కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సిబిఐ లేఖ రాశారు. అంతే కాదు ఎమ్మెల్యే జగన్ రెడ్డి దమ్ము, దైర్యం వుంటే 24 గంటల్లో సిబిఐ విచారణ కోరుతూ లేఖ రాయాలని సవాల్ విసిరారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా తనకి లిక్కర్ స్కామ్ కి సంబంధం వుందని వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ ఎంపి కేశినేని శివనాథ్ గురువారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.తన పై వచ్చిన ఆరోపణలు చేసిన మాజీ ఎంపి కేశినేని నాని ని జగన్ పాలేరు గా అభివర్ణించారు. అంతే కాదు జగన్ తోపాటు కేశినేని నాని పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.మీడియా సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే జగన్ దగ్గర విజయవాడ మాజీ ఎంపి కేశినేని నాని పాలేరుగా పని చేస్తున్నాడు. ఆ పాలేరు చేసే పనులు ఏంటంటే జగన్ ఆలోచనలను అమలు చేయటమన్నారు.అందులో భాగంగానే తన పై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు.హైదరాబాద్ లో తన స్థలం, రాజ్ కసిరెడ్డి స్థలం పక్క పక్కనే వుండేవని, తనకి స్థలంలోకి రాకపోకలు సాగించాలంటే తన స్థలం నుంచే రావాల్సి వుండటంతో ఇద్దరం కలిసి డెవలప్ చేయటానికి ఒక కంపెనీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2020-21 లో నాలుగైదు సార్లు రాజ్ కసిరెడ్డి కలిశాను.. రాజ్ కసిరెడ్డి జగన్ తో సత్సంబంధాలు కలిగి వుండటంతో కంపెనీ ప్రారంభించిన ఆరునెలల్లో తనకి కోట్ల రూపాయలు నష్టం కలుగుతున్నా తృణప్రాయం వదిలేసి వచ్చినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి ఈ నాటి వరకు రాజ్ కసి రెడ్డి తో తనకి ఎలాంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. ఇలాంటి ఆరోపణలు చేయటానికి ప్రధాన కారణం...లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మర్చలటానికి జగన్ అండ్ బ్యాచ్ చేస్తున్న కుట్రగా తెల్చి చెప్పారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ లో భాగస్వామ్యులు ఎవరనేది అందరికీ అర్థమవుతున్నపరిస్థితి వుందన్నారు. రిటైర్ట్ ఐ.ఎ.ఎస్ అధికారి సుప్రీం కోర్ట్ లో బెయిల్ నిరాకరణకు గురైన ఆ అధికారి ఆధ్వర్యంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగిందనేది వాస్తవమన్నారు. అన్ని దారులు కూడా తాడేపల్లి ప్యాలెస్ లోని నాలుగవ నెంబర్ గది వైపుకే చూపిస్తున్నాయన్నారు. ఈ నాలుగవ నెంబర్ గదిలోకి నలుగురికే అనుమతి వుందన్నారు, ఈ లిక్కర్ స్కామ్ లో వున్నజగన్ దంపతులు ఇద్దరు. సుప్రీం కోర్ట్ లో బెయిల్ రిజెక్ట్ మాజీ అధికారి , లిక్కర్ స్కామ్ నిందితుడు పోలీస్ కస్టడీలో వున్న రాజ్ కసి రెడ్డికే ఎంట్రీ వుందన్నారు.ఈ లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మార్చేందుకు పదిరోజల క్రితం హైదరాబాద్ లో ఐదుగురుతో ఒక సమావేశం జరిగిందని, అందులో ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, గోవిందప్పతో సహా విజయవాడ పాలేరు కూడా ఉన్నట్టు చెప్పారు. అలాగే విజయవాడ ప్రాంతానికే చెందిన మరో వ్యక్తి కూడా వున్నాడని వివరాలు తెలియాల్సివుందన్నారు. వీరంతా కలిసి పబ్లిక్ డొమైన్ లో వున్న నా వివరాలు సేకరించి అసత్య ఆరోపణలు చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలేరు ఎన్నికల ముందే ఈ వివరాలు మీడియా కి చెప్పటం జరిగిందన్నారు. రాజ్ కసిరెడ్డి తో వున్న ఆ లింక్ ను పట్టుకుని కట్టు కథలు అల్లుతున్నారన్నారు. మాజీ ఎంపి కేశినేని నాని జగన్ కి ఐదారు సంవత్సరాల క్రితమే అమ్ముడుపోయి పాలేరుగా మారడన్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కూడా ప్రతి నిత్యం జగన్ రెడ్డి మేసేజ్ లు పంపించి కోవర్ట్ గా పని చేశాడన్నారు. జగన్ హయంలోనే లిక్కర్ స్కామ్, శాండ్ స్కామ్ జరిగిందని, టిడిపి ఎంపి గా వున్న ఈజగన్ పాలేరు అప్పుడు ఎందుకు జగన్ ను నిలదీయ లేదంటూ నిగ్గదీశారు. ఆ రోజు లిక్కర్ స్కామ్ లో డబ్బులు, ఇసుక లో డబ్బులు తీసుకున్నాడు అందుకే జగన్ అన్యాయాలను నిలదీయలేదన్నారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్ లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) రెండు కంపెనీలు ద్వారా తను డబ్బులు తరలించినట్లు జగన్ తో పాటు ఆయన పాలేరు ఆరోపించారు. ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద వున్నాయి...ఎక్కడ వున్నాయో తేల్చాలి..అందుకే తన సిబిఐ ఎంక్వైయిరీ కోరుతూ సిబిఐ కి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ రెండు కంపెనీలు పాలేరు కంపెనీలా? జగన్ రెడ్డి కంపెనీలా నిగ్గు తేల్చాలన్నారు. జగన్ రెడ్డి లా సూట్ కేసు కంపెనీలు పెట్టే అలవాటు లేదన్నారు. . కష్టర్జితంతో పైకి ఎదిగానని తన కుటుంబానికి ఐదారు కంపెనీలు వున్నాయన్నారు.అవన్నీ పబ్లిక్ డోమైన్ లో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే జగన్ రెడ్డి లిక్కర్ స్కామ్ కి , రూ.3,600 కోట్లకి సంబంధం లేదనుకుంటే 24 గంటల్లోపు సిఈ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని సవాల్ విసిరారు. ఈ లిక్కర్ స్కామ్ సొమ్ము జగన్ రెడ్డి దగ్గరికి వెళ్లిందనే అందరికీ తెలిసిన విషయమే. దర్యాప్తు ముమ్మరం చేయటంతో నువ్వు నీ అనుచరులతో కలిసి ఆడే డ్రామాలు కట్టిపెట్టాలన్నారు. నీ అనుచరులు పాలేర్లు ఎంత అరిచి గోల చేసిన లాభం లేదని, తాడేపల్లి ప్యాలెస్ లో నాలుగవ నెంబర్ గదికి డబ్బులు వెళ్లాయన్నారు. తన నిజాయితీ నిరూపించుకునేందుకు సిబిఐ ఎంక్వైయిరీ కోరినట్లు తెలపగ్గా జగన్ రెడ్డి కి దమ్ము దైర్యం వుంటే నా సవాల్ స్వీకరించాలన్నారు.జగన్ పాలేరు చిరంజీవి పార్టీ పెడితే ఆ పార్టీలోకి వెళ్లాడు. పాలేరు వెధవ



వేషాలు చూసి పార్టీ నుంచి తప్పించారు.ఈ పాలేరు చిరంజీవి, పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకన్నారని ఆరోపించాడు. ఆ తర్వాత 2019 నుంచి జగన్ రెడ్డి కి అమ్ముడై పోయాడన్నారు. జగన్ పాలేరు కి లిక్కర్ స్కామ్ గురించి ముందే తెలుసు అన్నారు. తాను కరుడుగట్టిన తెలుగుదేశం పార్టీ అభిమానినని చెప్పటంతో పాటు, నేను పార్టీలు మారలేదు..మారేది లేదు... నా జీవింతాం తెలుగుదేశంలోనే ఉంటా... తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, విజయవాడ పార్లమెంట్ ప్రజల కోసం కష్టపడతా...అభివృద్ధి కోసం, పరిశ్రమల కోసం, ఉద్యోగాల కోసం, యువకుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు , పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా, కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కాదు ...ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు.
తాను దాక్కునే రకంగా కాదన్నారు.

**శత్రు దేశం గర్వం అణిచిన ఇండియన్ ఆర్మీ** పహల్గాంలో ఉగ్రవాది దాడికి పాల్పడిన ఉగ్రవాద శిబిరాలను దేశ ప్రజలు గర్వపడేలా భారత సైన్యం నేల మట్టం చేసిందని ఎంపి కేశినేని శివనాథ్ ఇండియన్ ఆర్మీకి ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. పహల్గాం లో టూరిస్టులను అతి దారుణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను వాటి సంస్థ శిబిరాలను నిర్మూలించే విధంగా పాకిస్తాన్ సరిహద్దులోని 9 ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడి దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు.దేశాన్ని ముక్కలు చేయాలనుకున్న శత్రు దేశం గర్వం దేశ సైనికులు అణిచి చూపించారన్నారు. ఉగ్రవాద శిబిరాల పై దాడి వాటి నాశనం పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఉపశమనం గా వుందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరి ఆకాంక్ష మేరకు ఈ దాడులు జరిగియన్నారు. . దేశానికి ఇలాంటి గొప్ప విజయానికి అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. .ఇలాంటి సైనిక వీరుల వల్లే దేశం సురక్షితంగా వుందన్నారు.

## ఎన్డీఏ కార్యాలయంలో ఎల్.ఓ.సీ ను అందజేసిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాలను గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.34 వ డివిజన్ ఖుద్దూస్ నగర్ కు చెందిన కే పాండురంగారావు (46) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరింత మెరుగైన వైద్యం నిమిత్తం ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 6 లక్షల 20, వేల ఎల్.ఓ.సీ ను శ్రీరామ్ కూటమినేతలతో కలిసి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా 35 వ డివిజన్ పెజ్జోని పేటకు చెందిన సయ్యద్ నాగూర్ వల్లీ హెర్నియాతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 3 లక్షల 80 వేలఎల్.ఓ.సీ పత్రాన్ని అందచేశారు త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య, దాడి మురళీకృష్ణ, పిల్లా రవి , చిట్టి,భాను తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)** పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన మూడు మండలాలు జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు కు చెందిన 131 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు,లెవెలింగ్ బ్లేడ్లు తదితర యంత్ర సామాగ్రిని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని రైతులకు సబ్సిడీపై ఇవ్వటం చాలా ఉపయోగకరమని ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 131 మంది రైతులకు 19.5 లక్షల రూపాయల సబ్సిడీతో వివిధ యంత్ర పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు,రైతు సంఘాలకు 80 శాతం సబ్సిడీతో డ్రోన్ సరఫరా చేస్తారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కింద 14000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు మొత్తం కలిపి 20 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వాటికి సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వివరాలు పరిశీలించిన తర్వాత నగదు జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీరామ తాతయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గారు,కాచవరం కాలువ ఎక్స్ చైర్మన్ యానాల గోపి, నంబూరి శ్రీనివాసరావు, వేదాద్రి సర్పంచి పేరయ్య, మాజీ సర్పంచి జగజీవన్, జగ్గయ్యపేట ఏడిఏ సి భవాని గారు మూడు మండలాల వ్యవసాయ అధికారులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య జగ్గయ్యపేట పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన మూడు మండలాలు జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు కు చెందిన 131 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు,లెవెలింగ్ బ్లేడ్లు తదితర యంత్ర సామాగ్రిని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని రైతులకు సబ్సిడీపై ఇవ్వటం చాలా ఉపయోగకరమని ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 131 మంది రైతులకు 19.5 లక్షల రూపాయల సబ్సిడీతో వివిధ యంత్ర పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు,రైతు సంఘాలకు 80% సబ్సిడీతో డ్రోన్ సరఫరా చేస్తారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కింద 14000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు మొత్తం కలిపి 20 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వాటికి సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు రైతుల వివరాలు పరిశీలించిన తర్వాత నగదు జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీరామ తాతయ్య గారు అన్నారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గారు,కాచవరం కాలువ ఎక్స్ చైర్మన్ యానాల గోపి, నంబూరి శ్రీనివాసరావు, వేదాద్రి సర్పంచి పేరయ్య, మాజీ సర్పంచి జగజీవన్, జగ్గయ్యపేట ఏడిఏ సి భవాని గారు మూడు మండలాల వ్యవసాయ అధికారులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి

**హైదరాబాద్,మే 8 (వార్తప్రభ)** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గురువారం ఉదయం మరణించారు. అయన మృతి పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. హబ్సిగూడ లోని నివాసానికి వెళ్లి రాజిరెడ్డి పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ల్యాండ్ పూలింగ్ కు రైతుల నుండి మిశ్రమ స్పందన

● ల్యాండ్ పూలింగ్ పై విధివిధానాలు చెప్పాలని అధికారులను నిలదీసిన రైతులు ● అమారావతి రైతులకే న్యాయం జరగలేదు ఇప్పుడు ఇస్తే మా పరిస్థితి ఏంటని ప్రశ్నించిన రైతులు ● ప్రాథమిక సభ మాత్రమే పూర్తి వివరాలు త్వరలో తెలుపుతాం-ఎమ్మార్వో





**ఇబ్రహీంపట్నం, మే 08 (వార్తా ప్రభ ప్రతినిధి):** అమరావతి రాజధాని అభివృద్ధిలో భాగంగా ల్యాండ్ పూలింగ్ గ్రామసభలకు మిశ్రమ స్పందన లభించింది. మండల పరిధిలోని మూలపాడు, కొటికలపూడి గ్రామాల్లో గురువారం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ల్యాండ్ పూలింగ్ గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ల్యాండ్ పూలింగ్ ను చాలా మంది రైతులు వ్యతిరేకించగా, కొంతమంది రైతులు అనుకూలం తెలిపారు. మరికొంత మంది రైతులు ల్యాండ్ పూలింగ్ పై విధివిధానాలు తెలపాలని అధికారులకు సూచించారు. విధివిధానాలు తెలుపకుండా నిర్ణయం తీసుకోలేమన్నారు. అమరావతిలో రాజధాని అభివృద్ధికి 35 వేల ఎకరాలు రైతుల నుంచి తీసుకుని పదేళ్లవుతున్నా సరైన న్యాయం జరగలేదన్నారు. ఇక్కడ మళ్లీ మూడు వేల ఎకరాలు తీసుకుని పంట భూములు లేకుండా చేస్తారా? అని ప్రశ్నించారు. అమరావతిలో కనీసం 500 మందికి ఉద్యోగాలు కల్పించే ఒక్క కంపెనీ రాలేదని, ఇప్పుడు ఇన్ని వేల ఎకరాలు తీసుకుని ఏం చేస్తారో సమాధానం చెప్పాలన్నారు. ల్యాండ్ పూలింగ్ లో తమ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ల్యాండ్ పూలింగ్ కు అనుకూలంగా ఉన్న రైతులు తమ భూములు ఇస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జై అమరావతి, జై జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఇదే సందర్భంలో ల్యాండ్ పూలింగ్ కు అనుకూలంగా ఉన్న రైతులు, వ్యతిరేకంగా ఉన్న రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. తమ భూముల ఇవ్వమని, తమ భూములు ఇస్తామని, విధి విధానాలు తేల్చకుండా తేల్చలేమని రైతులు వాగ్వాదానికి దిగడంతో సభలో గందరగోళం ఏర్పడింది. పోలీసులు కలుగజేసుకుని సర్ది చెప్పారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల అభిప్రాయ సేకరణకు మాత్రమే ఈ ప్రాథమిక గ్రామసభ ఏర్పాటు చేశామని, రైతులు తెలిపిన అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మరోసారి గ్రామసభ నిర్వహించి ఉన్నతాధికారులు విధివిధానాలు తెలియజేస్తారని ప్రకటించారు. కొటికలపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కేతనకొండ పరిధిలోని జమీపోతవరం ల్యాండ్ పూలింగ్ పై గ్రామ సభ నిర్వహించగా అక్కడి రైతులంతా వ్యతిరేకించారు. తమ భూములు ఇచ్చి నష్టపోలేమని స్పష్టం చేశారు. మూలపాడు, కొటికలపూడి సర్పంచ్ లు చింతల భూలక్ష్మి, రెంటపల్లి నాగరాజు, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి, వైస్ ఎంపీపీ - 1 బండి నాగమణి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు రామినేని రాజశేఖర్, గ్రామ కార్యదర్శులు అనిల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఇబ్రహీంపట్నం హైవే పైకి బూడిద నీరు

● ఘనత సాధించిన విటిపిఎస్ అధికారులు ● మఫియా కోసం ప్రజలకు ముప్పు...



**ఇబ్రహీంపట్నం, 08 (వార్తా ప్రభ ప్రతినిధి):** పశ్చిమ ఇబ్రహీంపట్నం జాతీయ రహదారి మీదకు, ఇళ్ల ముందుకు బూడిద నీరు చేరింది.బూడిద మాఫియాతో కుమ్మక్కైన విటిపిఎస్ అధికారులు ఆరోపణలు. మాఫియా కోసం పైపు లైన్లు లీక్ చేయడం వల్ల అధికంగా వచ్చే నీరు పశ్చిమ ఇబ్రహీంపట్నం వాసులకు ఇబ్బందిగా మారుతోంది. స్టేజీ 5 కు చెందిన పైపు లైన్లు పెద్ద బూడిద చెరువులో వదలకుండా లీక్ చేసి ట్రక్ టెర్మినల్ పాత చెరువులో వదిలివేస్తున్నట్లు తెలుస్తోంది. అధికంగా రావడం వల్ల ఆ బూడిద నీరు కాల్వల ద్వారా పశ్చిమ ఇబ్రహీంపట్నం ప్రాంతాన్ని ముంచి వేస్తుంది. గతంలో ఈ సమస్యను విటిపిఎస్ అధికారుల దృష్టికి తీసుకువెళితే ఇక నుంచి మొత్తం పెద్ద చెరువుకు మళ్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మాఫియా కోసం లీక్ చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలకే బూడిద కాలుష్యంతో ఇబ్బందులు పడుతుంటే మరో వైపు బూడిద నీరు ఇళ్ల ముందుకు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా జాతీయ రహదారి పై నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. విటిపిఎస్ అధికారులు తీరు మారకపోతే ఆందోళన చేస్తామని పశ్చిమ ఇబ్రహీంపట్నం వాసులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు

**తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు 15లోపు పూర్తి చేయాలి**
**మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్**





**ఇబ్రహీంపట్నం,08(వార్తా ప్రభ ప్రతినిధి):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు యువనేత నారా లోకేష్ సారధ్యంలో పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్. అధిష్టానం ఆదేశాల ప్రకారం పార్టీ సంస్థాగత ఎన్నికలను మే 15 నాటికి పూర్తి చేయాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ కోరారు.టీడీపీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో గురువారం నాడు గుంటుపల్లి లో ఇబ్రహీంపట్నం మండలం పార్టీ సమావేశం, కొండపల్లిలో మున్సిపాలిటీ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మే 27 నుంచి మూడ్రోజుల పాటు కడపలో మహానాడు నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని నియోజకవర్గ, పార్లమెంటరీ స్థాయిలో సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న సీఎం చంద్రబాబు కు అండగా నిలిచేందుకు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. జూలై నుంచి అర్హులందరికీ పింఛన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాల అమలు చేయనున్నట్లు తెలిపారు.మన కోసం, మన బిడ్డల ఉజ్వల భవిష్యత్ కోసం 75 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు శ్రమిస్తున్నారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంతో మన ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగు పడతాయన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా మనకు కోటిమంది సభ్యులు ఉన్నారన్నారు. మనమంతా ఐకమత్యంగా ఉండి టీడీపీని మరింత పటిష్టపరుద్దామన్నారు.అన్న ఎన్టీఆర్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు సేవలు అందిస్తుందన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి, ముస్లిం, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి టీడీపీ పెద్దపీట వేస్తుందన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పార్టీ శ్రేణుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. పార్టీ అధినేతలు సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ గారి స్ఫూర్తితో పార్టీని ముందుకు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సైన్యానికి సలాం

**పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం**
**ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిన భారత సైన్యం- సామినేని విమలభాను**
**అపరేషన్ సింధూర్ కు మద్దతుగా ప్రత్యేక పూజలు**



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)** పహల్గాం దాడికి ప్రతీకార చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతు వెల్లువెత్తుతోంది. సైన్యం వెంట మేమున్నాం అంటూ వారిలో నిలువెత్తు ధైర్యం నింపుతు న్నారు. అందులో భాగంగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి, విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను సైన్యానికి పూర్తి మద్దతు తెలుపుతూ గురువారం జగ్గయ్యపేట లోని ఆనందసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత సైన్యానికి మరింత శక్తి సామర్థాలు ఇవ్వాలని వేడుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సైన్యం పోరాటపటిమల్ని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి దేశం ప్రతీకారం తీర్చుకుందని చెప్పారు. మూడు ఉగ్రవాద సంస్థలపై సైన్యం చేసిన దాడి దేశం గర్వపడేలా చేసిందని కొనియాడారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేత వరకు విశ్రమించొద్దని కోరారు. భారత సైన్యానికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని అన్నారు. దేశాన్ని నాశనం చేయాలనుకునే ఉగ్రవాదులకు ఇదే తగిన గుణపాఠమని విమలభాను అన్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ జెండాలు చేబూని భారత మాతాకి జై అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## ఆర్ వి పల్లిలో సూర్యఘర్ పథకం పై అవగాహన సదస్సు



**పెడన,మే 8 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం రామానుజవర్తర్లపల్లి గ్రామం లో పీఎం సూర్య ఘర్ పథకం ఉపయోగాలు గురించి గ్రామ ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. సూర్యఘర్ పథకం వల్ల గృహ వినియోగదారులకు వొనగూరె ప్రయోజనాలను అధికారులు వివరించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచి రాజులపాటి రేణుకమ్మ అధ్యక్షత వహించారు. గూడూరు స్పెషల్ ఆఫీసర్ డిఎస్ఓ కె పార్వతి గూడూరు ఎంపీడీఓ ఎం వనజ ఎలక్ట్రికల్ ఏఇ మట్టా రాజేష్ ఏపీఎం రాజా గోవిందం గ్రామ పెద్దలు రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది హాజరు అయినారు.

## హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగిన వాసవీ మాత జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,మే 8 (వార్తాప్రభ) :** జై వాసవి జై జై వాసవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా బుదవారం హనుమాన్ జంక్షన్ వాసవీ కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మంటపంలో 108 మంది ఆర్యవైశ్య మహిళలచే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి అమ్మవారికి పంచామృతాభిషేకము సాయంత్రం అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. వాసవీ మాత ఆలయ కమిటీ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి రామారావు, కళ్యాణ మండపం ప్రెసిడెంట్ చామర్తి రాంబాబు , బాపులపాడు మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కొనకళ్ళ రాజశేఖర్, వి. వెంకటేశ్వరావు , వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చామర్తి లోక నాథ్ , నారికమల్లి ప్రసాద్, రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ ఆలయం వద్ద పలు అభివృద్ధి పనులకు ఆమోదం



**పెనుగంచిప్రోలు,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నందు గురువారం ధర్మకర్తల మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు అధ్యక్షతన సాధారణ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి -2025 నుండి మార్చి -2025 వం-కు ఆదాయ వ్యయములు పరిశీలించుట, వివిధ టెండర్ల బహిరంగ వేలముల ఫలితములు ఆమోదించుట, ఆలయం వద్ద నూతనంగా అన్న దాన భవనము నిర్మాణము, కార్యాలయ భవనము నిర్మాణము, మొదటి పొంగలి షెడ్డును 5 షాపులుగా మార్చుట, పాత కేశ ఖండన శాలను పొంగలి షెడ్డుగా మార్చుట, డార్మిటరీ, కేశఖండనశాల మరియు టాయిలెట్ బ్లాకు ప్రాంతముల గ్రౌండ్ ఫిల్లింగ్ పనులు, సి.సి రోడ్డు, డ్రైన్, ప్రహారి గోడ నిర్మాణము మొదలగు అభివృద్ధి పనులు సంబంధించి చర్చించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషోర్ కుమార్, ఈ.ఈ. రమాదేవి, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాగా కబ్జా... రాత్రికిరాత్రే స్లాబ్ నిర్మాణం..

- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం.



**చల్లపల్లి/అవనిగడ్డ,మే 8 (వార్తాప్రభ) :** నిత్యం రద్దీగా ఉండే బందరు రోడ్డు - సంత బజారు రోడ్డు కూడలిలో ప్రభుత్వ భూమిలోకి చొచ్చుకొచ్చి కమర్షియల్ భవనం అక్రమ నిర్మాణానికి రాత్రికిరాత్రే కాంక్రీటు స్లాబ్ వర్క్ పూర్తి చేసినా సంభందిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది.స్వచ్ఛతా కార్యక్రమాల నిర్వహణతో దేశవ్యాప్తంగా ఖ్యాతి గాంచి జాతీయ స్థాయి-ంలో సైతం అనేక అవార్డులు సొంతం చేసుకుని ఆదర్శప్రాయంగా నిలిచిన స్వచ్ఛచల్లపల్లి లో నిత్యం రద్దీగా ఉండే ముఖ్య కూడలిలో ప్రభుత్వ స్థలం దర్గాగా కబ్జా చేసి రాత్రికిరాత్రే అక్రమ శాశ్వత నిర్మాణం శరవేగంగా పూర్తి చేసినా స్థానిక అధికారులు కంటితుడుపు చర్యలకే పరిమితమవడం విమర్శల పాల్జేస్తుంది .పేదలెవరైనా బతుకుదెరువు కోసం రోడ్డు ప్రక్కన అప్పోసొప్పో చేసి చిరువ్యాపారం పెట్టుకుంటే పీకిపందిరేసి ఇది స్వచ్ఛ సుందర చల్లపల్లి అని హడావుడి చేసి బతుకులు బజారున పడేసిన ఘన చరిత్రను సొంతం చేసుకున్న అధికారులు ప్రధాన కూడలిలో దర్గాగా కబ్జా తతంగం జరిగితే స్పందించిన తీరుపట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలం దర్గాగా కబ్జా చేసి బుధవారం రాత్రికిరాత్రే కాంక్రీటు తో శాశ్వత నిర్మాణం పూర్తి చేస్తే స్థానికుల నుండి వెల్లువెత్తిన విమర్శలకు స్పందించిన అధికారులు గురువారం ఉదయం అక్రమిత స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి కంటితుడుపు చర్యలకు తెరతీశారు.అక్రమణ తొలగింపు పేరుతో హడావుడి చేసి ఆపై అక్కడ నుంచి నిష్క్రమించారని ,ఎక్కడి ఆక్రమణ అక్కడే ఉంచి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిత్యం రద్దీగా ఉండే ముఖ్య కూడలిలో ప్రభుత్వ భూమిలోకి చొచ్చుకొచ్చి చేసిన అక్రమ నిర్మాణాన్ని సంభంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వతంగా తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు .

# ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి

- వాసవి క్లబ్ వనితా విదర్భ పురి గుడివాడ వారీ ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమం.. అమ్మవారికి పట్టు చీర పసుపు కుంకుమ బహుకరణ.. అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న మహిళలు...





**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి 4642వ జయంతి సందర్భంగా వాసవి క్లబ్ వనితా విదర్భ పురి గుడివాడ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు కుంకుమ పూజా కార్యక్రమాలు 150 మంది సుహాసినిలచే జరపబడింది. అమ్మవారికి పట్టు చీర పసుపు కుంకుమ క్లబ్ తరఫున గోకవరపు రోహిణి దంపతులు సమర్పించారు. అలాగే గోవులకు దాన ఏర్పాటు చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రము అంగ రంగ వైభవముగా అమ్మవారి యొక్క ఊరేగింపులో విశేషంగా 150 మంది మహిళలు క్లబ్ తరఫున పాల్గొన్నారు. అంతేకాకుండా మహిళలందరూ అమ్మవారి రథానికి ఎదురుగా వారు పోసి విశేషంగా నవరత్నాలతో కూడిన హారతులు ఇచ్చి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ పరిశ్రమల శాఖ మంత్రి టి జి భరత్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మొదలగు వారు విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత విదర్భపురి గుడివాడ ప్రెసిడెంట్ చలువాది లక్ష్మీ సురేఖ, సెక్రటరీ బోండా నాగవల్లి, ట్రెజరీ గోకవరపు రోహిణి మరియు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తాతా రజని కుమారి, నూకల శివ జ్యోతి, రవ్వ గిరిజ, జిల్లా సుధారాణి, కొత్త జ్యోతి, తాత పద్మలత, విజయలక్ష్మి గార్లు మొదలగు ఫాస్ట్ ప్రెసిడెంట్ క్లబ్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 16న శ్రీ లక్ష్మీగణపతి హెూమం..



- ధర్మకర్తల మండలి సభ్యులకు దరఖాస్తుల ఆహ్వానం.. :
- ముఖమండపం పునర్ నిర్మాణంనకు రూ॥ 10116/-లు విరాళం.. :

**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** పట్టణం, మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానం లో వైశాక మాసం ది 16.05.2025.శుక్రవారం బహుళ చవితి సంకట హర చతుర్థి పర్వదినం సందర్భంగా శ్రీ స్వామివారి ఆలయ ఆవరణలో వేదపండితులచే శ్రీ లక్ష్మీగణపతి హెూమం పూజా కార్యక్రమము జరుగునని కార్యనిర్వాహ్నాధికారి యార్లగడ్డ వాసు తెలియజేశారు. ఈ యొక్క హెూమం పూజా కార్యక్రమము చేయించుకొను భక్తులు రు. 516/-లు దేవస్థానం ఆఫీస్ నందు చెల్లించినచో పూజా ద్రవ్యములు దేవస్థానం వారే సమకూర్చేదరు. కావున మీ యొక్క గోత్ర నామములు నమోదు చేయించు కోవలసినదిగా ఈఓ వాసు కోరారు.

**ధర్మకర్తల మండలి సభ్యులకు దరఖాస్తుల ఆహ్వానం.. :** కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణంలో మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంనకు ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈ.వో యార్లగడ్డ వాసు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ధర్మకర్తల అప్లికేషన్లు 20 రోజుల్లో జిల్లా అసిస్టెంట్ కమీషనర్, దేవదాయ శాఖ, మచిలీపట్నం వారికి దరఖాస్తు చేసుకోవాలనీ పేర్కొన్నారు.

**దేవస్థానం ముఖమండపం పునర్ నిర్మాణంనకు రూ॥ 10116/-లు విరాళం.. :** కృష్ణా జిల్లా, గుడివాడ పట్టణం, మెయిన్ రోడ్ లో వెంచేసియున్నా శ్రీ విగ్నేశ్వర స్వామివారి దేవస్థానం లో



దేవాలయం ముఖమండపం పునర్ నిర్మాణం నకు గుడివాడ వాస్తవ్యులు శ్రీ దొగ్గ కృష్ణా రావు గారు వారి తల్లి తండ్రులు జ్ఞాపకర్థం రూ॥ 10116/-లు విరాళం దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ సాయన రాజేష్ కు అందచేసియున్నారు. ఈ సందర్భముగా వారిని శేషవస్తంతో సత్కరించియున్నారు.

# వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు, జ్ఞాపికల అందచేత





**గుంటూరు,మే 8 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రతిభా పురస్కారాలు మరియు జ్ఞాపికల బహుకరణ కార్యక్రమం జరిగింది. స్థానిక అరండల్ పేట, తాలూకా కాంపౌండ్ లో గల రాష్ట్ర పెన్షన్ల హాల్ నందు 2025 సంవత్సరం కి గాను 10 వ తరగతి లో 500 మార్కులు పైన సాధించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థిని, విద్యార్థులకు నగదు పరిష్కారంతో పాటు, మెమొంటో మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశం అందజేశారు. చిన్నతనం నుండి చదువులో రాణిస్తూ మంచి ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులలో బద్ధకం వదులుకొని చదువు నందు శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తు పొందాలన్నారు. తాను కూడా ఒక బీసీ సామాజిక వర్గం నుండి వచ్చిన వాడినని తెలిపారు. ఓ.బి.సి రాష్ట్ర అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో బాగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి మీద ఉన్నదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాసరావు యాదవ్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నిరుపేదలు నివసించేటటువంటి ప్రాంతాలలో దుప్పట్లు పంపిణీ, ఆహార పొట్లాలు, దుస్తులు అందజేయడం, పేద విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడం తో పాటుగా బాగా చదివే విద్యార్థులకు తగిన పారితోషకాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు తో పాటు మెడికల్ క్యాంపులు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పర్సన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్, పాశం సర్దార్ అభినంద్ యాదవ్, కోనంకి మురళీకృష్ణ యాదవ్, అలా లక్ష్మీ ప్రసన్న, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ కిరణ్మయి దేవి రెడ్డి, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శరత్ బాబు, టీచర్లు నరసింహారావు, సాదం సత్యనారాయణ, అనంగి శ్రీనివాస్, రాణి రుద్రమదేవి మరియు శ్రీకృష్ణ అకాడమీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ రెడ్ క్రాస్ డే - మజ్జిగ పంపిణి కేంద్రం..





**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** మే 8వ తారీఖున ప్రపంచ తలసీమియా దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం అవుట్ గెట్ నందు వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భముగా రెడ్ క్రాస్ సంస్థ గురించి వివరించి ప్రజలను అప్రమిత్తం చేయడం జరిగినది. ప్లే కార్డులను ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ చలువాది మోహన్ రావు, సిహెచ్ మల్లిక్, పామర్తి కేశవరావు, బత్తెన శ్రీనివాసరావు, ఎం వీరశేఖర్, దండమూడి సీతారామస్వామి, శైలజ లు అనేకమంది పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేసినారు వారికి ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ ధన్యవాదములు తెలియజేసారు.

**గుడివాడ వాకర్స్ ఆధ్వర్యాన బట్టర్ మిల్క్ క్యాంపు.. :** గురువారం మే 8వ తారీఖున కొత్త మునిసిపల్ ఆఫీస్ రోడ్డు నందు మూడవ రోజు బట్టర్ మిల్క్ క్యాంపు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ చలివాది మోహన్ రావు, మరియు బొగ్గరపు తిరుపతయ్య, ఘంటా చంద్రశేఖర్, ఎం. వీరశేఖర్, దండమూడి సీతారామస్వామి, చిన్నం గంగాధర్ రావు, మెరుగుమాల బ్రహ్మయ్య, శైలజ లు పాల్గొని దిగ్విజయం చేశారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో డా॥ మాగంటి, డా॥ పునుకొల్లు లకు ఘనసత్కారం..



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** గుడివాడ రోటరీ క్లబ్ వారాంతపు సమావేశం సందర్భాన్ని పురస్కరించుకుని రోటరీ సభ్యులుగా ఉంటూ, గుడివాడ ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) అధ్యక్షుడిగా ఎన్నికైన రొటేరియన్ డా॥ మాగంటి శ్రీనివాస్ మరియు కార్యదర్శిగా ఎన్నికైన రొటేరియన్ డా॥ పునుకొల్లు శ్రీనివాస్ లను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా॥ పొట్లూరి వంశీ కృష్ణ, గౌరవ అతిథులుగా డా॥ ఉండవల్లి సురేష్ బాబు మరియు డా॥ దేవరపల్లి సూరజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పొట్లూరి వంశీ కృష్ణ మాట్లాడుతూ డా॥ మాగంటి శ్రీనివాస్ మరియు డా॥ పునుకొల్లు శ్రీనివాస్ లు ఇద్దరూ కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లోను మరియు వైద్య సేవలలోను చాలా ఉత్తమ స్థాయిలో ఉంటూ ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించారని.. మునుముందు వారు గుడివాడ ఐఎంఏని కూడా ఉన్నత స్థితిలో ఉంచగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు, క్లబ్ కౌన్సిలర్లు జి. బాబు శ్రీకర్ మరియు డా॥ పి. విశ్వేశ్వరరావు, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ మరియు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు..



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మచిలీపట్నం గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ సంస్థ స్థాపకులు సర్ హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ వీరేంద్రనాథ్ సిపిఆర్ పై అవగాహన కల్పించి ఆపద సమయంలో ప్రాణ రక్షణ ఏ విధంగా చేసుకో వచ్చునో తెలియశారు. తరువాత డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆవరణలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి నివాళులర్పించి చలివేంద్రం, మజ్జిగ పంపిణీ, పేదలకు వస్త్రాల పంపిణీ పిల్లలకు బిస్కెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చంద్రశేఖర రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా సెక్రటరీ శంకర్ నాథ్ మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ & కలెక్టర్ బాలాజీ నాయకత్వంలో కృష్ణాజిల్లాలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల గురించి వివరించి కలెక్టర్ బాలాజీ గారు ఈరోజు గవర్నర్ గారి నుండి రెడ్ క్రాస్ పథకాన్ని అందుకోవడం జిల్లాకే గర్వకారణం అని పేర్కొన్నారు. పై కార్యక్రమంలో ట్రెజరర్ కొండపల్లి రామ్ బాలాజీ, స్టేట్ ఎంసీ మెంబర్ కొత్తగుండు రమేష్, ఎంసీ మెంబర్ లు మాధవి, లక్ష్మీ దుర్గ, వీరేంద్రనాథ్ పలువురు రెడ్ క్రాస్ సభ్యులు హాజరయ్యారు.

## ఆరు నెలలకోసారి రక్తదానం చేయండి అది మీ ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** గురువారం పెదపారుపూడి గ్రామ నివాసి పాతపాటి సుభాషిని (వయసు 60 సం॥) పచ్చకామెర్లు ముదిరి రక్త హీనత వల్ల ప్రాణాపాయం సితిలో గుడివాడ ఏరియా హాస్పిటల్లో చేరినది రక్తము బాగ తక్కువగా ఉన్నదని ఓ పాజిటివ్ రక్తము కావాలి తెచ్చుకోండి అని డాక్టర్లు చెప్పినారు.. రెండు రోజులు ఎవరూ దొరక ఇబ్బంది పడుతూ నా అడ్రస్ తెలుసుకొని మా షాపు వద్దకు పేషెంట్ అక్క బావ వచ్చి నాకు చెప్పినారు వెంటనే పామర్రు రోడ్డు పెద్దకాలవ వద్ద కిల్లి బడ్డీ తను మద్దుల పవన్ కుమార్ వెళ్లి రక్తదానము చేసినారు. ప్రస్తుతం పేషెంట్ కులాసాగా ఉన్నది. సకాలంలో రక్త దానము చేసిన పవన్ కుమార్ ని పలువురు అభినందించారు. పవన్ కుమార్ మా ట్రస్సు ద్వారా 13వ సారి రక్తదానం చేయటము అని కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ రక్తదానము చేయండి ప్రాణాలు కాపాడండి రక్తదానము చేయాలనుకునేవారు మీ అడ్రస్సు సెల్ నెంబరు సెల్ నెంబరు 93463 34954 తెలియచేయాలనీ కోరారు.

## కంకిపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి



**కంకిపాడు,మే 8 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎంపిక గురువారం నిర్వహించారు. కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ దేవినేని రాజ, తుమ్మలపల్లి హరికృష్ణ, బండి నాంచారయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు గొంది శివరాం కృష్ణ ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహించగా చిట్టూరి నాగేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షులుగా . ప్రధాన కార్యదర్శిగా పి. రాజాని, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ ఎంపీపీ దేవినేని రాజా గ్రామ కమిటీని అధికారికంగా ప్రకటించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పదవి స్వీకరించిన చిట్టూరి నాగేశ్వరరావుని, కమిటీ సభ్యులను టిడిపి నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేగంగా జల జీవన్ మిషన్ పనులు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 8 (వార్తాప్రభ) :** జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కేంద్ర అధికారులకు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం అమలు ప్రక్రియ, పథకం అమల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై గురువారం న్యూఢిల్లీ నుండి ప్రాజెక్టు అమలు జరుగుతున్న రాష్ట్రాలలోని జిల్లాల కలెక్టర్లతో కేంద్ర జల జీవన్ మిషన్ ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నగరంలోని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే జల జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రూ. 6,100 కోట్ల నిధులతో ఎన్‌టీఆర్ జిల్లాలోని 16 మండలాలు, కృష్ణాజిల్లాలోని 24 మండలాలు, ఏలూరు జిల్లాలోని పది మండలాలు మొత్తం 50 మండలాలను కలిపి వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి తాగునీరు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో రెండు వేల కోట్ల రూపాయల నిధులతో 337 పనులు జరుగుతున్నాయని, ఇవి వచ్చే ఆగస్టు నాటికి పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పులిచింతల నుండి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని గ్రామాలకు, ఇబ్రహీంపట్నం వద్ద వీటీపీఎస్ కూలింగ్ కెనాల్ నుండి మైలవరం, జి.కొండూరు, తిరువూరు, ఎ.కొండూరు మండలాలలోని వివిధ గ్రామాలతో పాటు గొల్లపూడి వద్ద నుండి ఏలూరు జిల్లాలోని 10 మండలాలు, కృష్ణాజిల్లాలోని 24 మండలాలు, ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు, విస్సన్నపేట, జి.కొండూరు మండలాల్లోని వివిధ గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయండి - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల డిమాండ్.

**పెనుగంచిప్రోలు,మే 8 (వార్తాప్రభ) :** సిఐటియు మండల సదస్సు గురువారం పెనుగంచిప్రోలు సీఐటియు కార్యాలయంలో పీ.శిరీష అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా సి.ఐ. టీ. యూ. కార్యదర్శి ఎ. కమల హాజరైన్నారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ కేంద్రాల్లోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర, సమైక్య ప్రజా సంఘాలు మే 20 తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో ఆశ ,అంగన్వాడి వర్కర్లకు ఇచ్చే సంక్షేమ పథకాలలో ముఖ్యమైన వితంతు పెన్షన్లు, ఒంటరి మహిళా పెన్షన్లు నిలిపివేశారన్నారు. స్కీన్ వర్కర్లుగా ఉన్న అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ ,పెన్షన్, లాంటి చట్టాలు ఏమీ వర్తించడం లేదని ,కనీసం వేతనం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ చట్టాలు వర్తించని కనీస వేతనం లేని వాళ్ళు ఎలా ప్రభుత్వ ఉద్యోగులు అవుతారని, ఆ పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు .ఇచ్చే జీతాలు కూడా అంగన్వాడీలకు మధ్యాహ్నం భోజనం కార్మికులకు నెలనెలా సక్రమంగా రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతే కాకుండా బిల్డింగ్ కార్మికులు సంక్షేమ బోర్డు పోరాడి సాధించుకున్నారని, కానీ ఆ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాల్సినటువంటి నిధులను పక్కదారి పట్టించి, క్లెయిమ్స్ పెండింగ్ లో పెట్టటం సరి అయింది కాదని, బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, చట్ట ప్రకారం పర్మినెంట్ కార్మికులు చేసే పని కాంట్రాక్ట్ కార్మికులు చేస్తే వారికి పర్మినెంట్ కార్మికుల వేతనాలు అలవెన్సు, బెనిఫిట్ లు ఇవ్వాలని ఆమె అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కార్మికులతో సమానంగా



పనిచేసినప్పటికీ సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పును కూడా అమలు చేయడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులను, ఉద్యోగులను మరింత అభద్రత లోకి నెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాలు కోరుతున్నాయన్నారు. కనీస వేతనం 26,000, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, సమాన పనికి సమాన వేతనం,కార్మికులకు గుర్తించి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, పంచాయతీ, ఆటో, ముఠా, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్, హాకర్స్, వంటి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ, ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొనే డిమాండ్ల పరిష్కారం కోసం మే 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా, అన్ని పట్టణ ,మండల, పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ప్రదర్శన సభలలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల సి.ఐ.టీ. యు. కార్యదర్శి ధారా నాగేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు డి.వాణి, సైదమ్మ,కె.కూమారి,ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు, I యం.జ్యోతి, జె.సరస్వతి, యం.స్వాతి,జె.నూరాబి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే.నాగుల మీరా,ధారా గోపాలరావు, రైతు సంఘం నాయకులు ఒంటి పులి అంకుల్ తదితరులు పాల్గొన్నారు.

# డా.పాల్ దినకరన్ రాక సంతోషం - ఎమ్మెల్యే వనమాడి

● స్టేజ్ ఏర్పాటు ● పీస్ ఫెస్టివల్ జెండా ఆవిష్కరణ





**కాకినాడ,మే 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ సువార్తికులు డా.పాల్ దినకరన్ ప్రసంగం వినడం కోసం అనేక ప్రాంతాల నుంచి ఎంతో మంది ఎదురుచూస్తారు. అలాంటిది మన కాకినాడ రావడం మనకు ఎంతో గర్వకారణమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. కాకినాడ మెక్లారిన్ హై స్కూల్ గ్రౌండ్ లో లూక్ మెమోరియల్ పీస్ టెంపుల్ బిషప్ యెల్చూరి విద్యా సాగర్ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజులు (శుక్ర,శని, ఆదివారాలు)"శాంతి ప్రార్ధనా పండుగలు" జరుగనున్నాయి. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా "శాంతి ప్రార్ధనా పండుగలు" స్టేజ్ పనులకు రిబ్బన్ కట్ చేసి పీస్ ఫెస్టివల్ జెండా ఆవిష్కరణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం సమాజానికి కావాల్సింది శాంతి కావాలి. అలాంటి శాంతి కోసం మన కాకినాడలో ఇలాంటి మీటింగ్స్ పెట్టినందుకు డా.పాల్ దినకరన్ కి తన తరుపున ఎటువంటి సహకారం అయినా అందిస్తామన్నారు. "పీస్ ఫెస్టివల్ "నిర్వాహకులు బిషప్ యెల్చూరి విద్యా సాగర్ మాట్లాడుతూ పాల్ దినకరన్ చెన్నై నుంచి కాకినాడ నగరానికి విచ్చేసి ఈ శాంతి పండుగలు సందర్భంగా పట్టణం,రాష్ట్రం,దేశం శాంతి కొరకు ప్రార్ధించడమే కాకుండా ప్రభుత్వానికి తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ టు ది నేషన్ డైరెక్టర్ బిషప్ యెల్చూరి పాపారావు,బిషప్ యెల్చూరు జోసఫ్,దయా గృహం ఏల్చూరి సుధాకర్, బెరాకా చర్చి ఫౌండర్ బిషప్ జోసెఫ్ బెన్నీ, రెవ.మోజెస్ కిరణ్, పాల్ ప్రసాద్, పరిమి ఇస్సాకు, రాజా చౌదరి,కల్చర్ ఆఫ్ కనెక్టివిటీ సిఇఓ విక్టర్ విల్సన్ పన్నెండు పాస్టర్ ఫెలోషిప్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం







**విజయవాడ, మే 8 (వార్తాప్రభ) :** చిత్తరంజన్ గ్రేడ్ 2 శాఖ గ్రంధాలయం సత్యనారాయణపురం నందు మే 8 న, వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఈ క్రింద విధంగా శిక్షణ తరగతులు నిర్వహించడం అయినది. మొదటిగా కె. శేష బాల రిటైర్డ్ రైల్వే చీఫ్ ఆఫీసర్ భగవద్గీత శ్లోకాలు మరియు నీతి కథలు, ఇ.వి ప్రేమ్ కుమార్ ప్రభాస్ కాలేజీ లెక్చరర్ మ్యాథమెటిక్స్, ఎమ్ అనురాధ రిటైర్డ్ ఉపాధ్యాయురాలు జనరల్ నాలెడ్జ్, యం.డి అమీనా ఇంటర్ విద్యార్థిని చే చిత్రలేఖనం తదితర తరగతులను నిర్వహించబడినది. అనంతరం బుద్ధ పౌర్ణమి సందర్భంగా విజయవాడ వన్ టౌన్ జనరల్ పోస్ట్ ఆఫీస్ వారిచే గ్రంథాలయం నందు మినీ స్టాంప్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా పోస్టల్ సిబ్బంది వారు వివిధ రకాల స్టాంప్ కలెక్షన్ గురించి వివరిస్తూ స్టాంప్ కలెక్షన్ అనేది ఒక ప్రత్యేకమైన హాబీ (అభిరుచి) అని వాటియొక్క ఉపయోగాలు తెలియజేసి విద్యార్థులకు వాటి పై అవగాహన కల్పించడమైనది. తదుపరి గౌతమ బుద్ధుని చిత్రంపై చిత్రలేఖనం పోటీ నిర్వహించి పాల్గొన్న విద్యార్థులందరికి సుమారుగా 50 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేసారు. ప్రభాస్ కాలేజీ లెక్చరర్ ఈ.వి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చిత్రలేఖనం ఊహకి రూపాన్ని ఇచ్చే గొప్ప సాధనం అన్నారు. అంతేకాకుండా సృజనాత్మక శక్తితో అద్భుత చిత్రాలు గీయడం విద్యార్థి దశను ఉండే అలవాటుగా మారాయన్నారు. గ్రంధాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ చిత్రలేఖనం బావ వ్యక్తీకరణ, మానవ చరిత్ర, సాంప్రదాయాలు, జీవనశైలి, వ్యవస్థ, ఇలా దేనినైనా ఆవిష్కరించే శక్తి చిత్రలేఖనంకు ఉందన్నారు. విద్యార్థి దశ నుండి చిత్రలేఖనంపై అభిరుచి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వాలంటీర్స్, పోస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టరుకు పురస్కారం అందజేత





**కాకినాడ,మే 8 (వార్తాప్రభ) :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్ దర్బార్ హాలులో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్సిఎస్) రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్లకు పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 రక్త దాన కేంద్రాలు నడుస్తున్నాయని అందులో ప్రతి సంవత్సరం 65 వేల రక్త యూనిట్లు పైగా సేకరించడం జరుగుతుందన్నారు. ఇందులో నుంచి అవసరం ఉన్న ప్రజలకు లక్షకు పైగా యూనిట్ల రక్తం ఇవ్వడం జరుగుతుందని, అందులో మూడవ వంతు యూనిట్లు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందే పేద రోగులకు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలికి బంగారు పతకం పురస్కారం అందజేసి అభినందించారు. జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు విస్తృతంగా అందించుటకు నిరంతరం రెడ్ క్రాస్ జిల్లా కమిటీకి దిశా నిర్దేశాలు చేస్తూ ముందుకు నడపడం విశేషం.కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అందుకున్న ఈ అవార్డు, జిల్లాకే గర్వకారణం. రాష్ట్రవ్యాప్తంగా మానవతా సేవా కార్యక్రమాల బలోపేతానికి కృషి చేస్తున్న వారికి ఈ అవార్డు విశిష్ట గుర్తింపుగా నిలుస్తుంది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రథమ మహిళ సమీరా నజీర్, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహర్లాల్, ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ వై డి రామారావు,రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ శాఖ సీఈవో, ప్రధాన కార్యదర్శి ఏకే. ఫరీదా, రాజ్ భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి మేమున్నాం సేవా సంస్థ ఆర్థిక సాయం

**పెడన,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక 17 వ వార్డు మస్జీద్ దగ్గరలో నివాసం ఉంటున్న చేనేత కార్మికురాలు వుమ్మిటి లక్ష్మి (ఒంటరి మహిళ )ఆమె కుమార్తె వుమ్మిటి హారిక విద్యాభ్యాసం కొరకు కాలేజీ ఫీజు కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నందున మేమున్నాం సేవా సంస్థ ద్వారా35 వేల రూపాయల నగదు తో పాటు కొంత నిత్యవసర సరుకులు కూడా బందర్ రెవెన్యూ డివిజనల్ అధికారి చేతుల మీదగా అందించడం జరిగిందని ఆ సేవా సంస్థ చైర్మన్ వీణం శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆమె నివాసానికి వెళ్లి మచిలీపట్నం ఆర్డిఓ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆ విద్యార్థి ఉన్నత విద్యని అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె తల్లి ఎంతో ప్రయత్నం చేయగా రెక్కాడితే గాని డొక్కాడని ఆ చేనేత కార్మికురాలు ఎంతో కష్టపడి చదివించిందని, కానీ విద్యాభ్యాసం రెండవ సం..ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వలన కాలేజి నిర్వాహకుల ఒత్తిడి మేరకు తమ సేవా సంస్థని ఆశ్రయించడంతో కొలుకుల జె ఎస్ బళ్ల ప్రసాద్ సింగరాజు ప్రకాశరావు ప్రసాద్ ,చందన నారాయణ రావు,మాచర్ల దుర్గాప్రసాద్, దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించటం జరిగిందని



పేర్కొన్నారు. దీంతో ఆ ఫౌండేషన్ సభ్యులకు దాతలకు పట్టణ ప్రజలు, కొంతమంది ప్రముఖులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కే అనీల్ కుమార్ ,కమిషనర్ మన్నెం గోపాలరావు టీ పి ఓ.బళ్ల సుజనా కొసనం కరుణ కుమారి నల్ల సాయి బాబు పిచ్చుక విజయ్ మేడక కిషోర్,పట్టిసపు పవన్ కళ్యాణ్ ,పెడసనగంటి సాయికుమార్ రియాజ్ కొండా వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# అవనిగడ్డలో "విజయ సింధూరం - జయహో మోడీ ర్యాలీ"



**అవనిగడ్డ,మే 8 (వార్తాప్రభ) :** ఉగ్రవాదంపై భారత్ పోరు అద్వితీయం అని టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో "విజయ సింధూరం - జయహో మోడీ" కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన నాయకులు పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి జయహో భారత్ అంటూ నినదించారు. జాతీయ పతాకాలు చేతబూని భారత సైన్యానికి మద్దతుగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం నాయకులు లంకే యుగంధర్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కర్రా సుధాకర్, జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నాయకులు యాసం లంకమ్మ, చెన్ను శివాజీ, చెన్ను బాబూరావు, లింగం బాబూరావు, మండలి వెంకటేశ్వరరావు, దేగల రాఘవ, విశ్వనాధుని మురళీమోహన్, మొగల్ మురాద్ బేగ్, యలవర్తి చిన్నా, కొండవీటి పాండురంగారావు, భోగిరెడ్డి బుజ్జిబాబు, గుగ్గిలం శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల సమస్యలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు దృష్టికి తీసుకువెళ్లిన సోలా రాఘవరాజు



**జి.కొండూరు,మే 8 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలను ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవరాజు, టి ఆర్ టి యు ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి భాజాని లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు దృష్టికి తీసుకువెళ్లారు.గురువారం శాసనసభ్యులు వసంత ను కలిసి వారు ఉపాధ్యాయ సమస్యల ను వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా కోరారు.దృష్టి లోపంతో బాధపడే ఉపాధ్యాయుల కు బదిలీలు చట్టం నుంచి మినహాయింపు ఇవ్వవలసిందిగా కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1:40 మించకుండా ఉండాలని, ప్రాథమికోన్నత పాఠశాలలో అన్ని స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కొనసాగించాల్సిందిగా కోరారు.అలాగే ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ప్రతి ఉన్నత పాఠశాలలో ఉర్దూ పోస్టును కేటాయించాలని,మండల కేంద్రాల్లో ఉన్న ఉన్నత పాఠశాలల్లో జూనియర్ కాలేజీలను కొనసాగించాలని కోరుతూ రాఘవరాజు, భాజాని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కి వినతి పత్రం అందజేశా రు. ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని రాఘవ రాజు తెలిపారు.

# వివాద రహిత సమాజమే లక్ష్యం - మండలి వెంకట్రామ్






**విజయవాడ (జి.కొండూరు),మే 8 (వార్తాప్రభ) :** వివాద రహిత సమాజమే లక్ష్యమని,ప్రతి ఒక్కరూ సేవాభావంతో పనిచేయటం, ఇతరులకు హాని చేయకుండా ఉండటం, సర్వమత సమ్మేళనంగా ఉంటే భావి ప్రపంచం సుఖ శాంతులతో మనగలుగుతుందని అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ తనయుడు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు.విద్యార్థి వికాస వాహిని ఆధ్వర్యంలో విజయవాడ రామమోహన్ గ్రంథాలయంలోని అటల్ బిహారి వాజపేయి విజ్ఞాన కేంద్రంలో బుధవారం సాయంత్రం విశ్వకవి రవీంద్రుని స్మారక ప్రసంగం జరిగింది. ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన మండలి వెంకట్రామ్ మాట్లాడారు. రవీంద్రుని రచనల్లో గీతాంజలు చాలా గొప్పదనీ, ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచనగా వివరించారు. మానవుల్ని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశమని వివరించారు. గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమని భావరించారన్నారు.దీనికోసం శ్రీ నికేతనాన్ని నెలకొల్పి గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషిచేశారన్నారు. ప్రపంచ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, సాహితీ విశ్లేశకులు డాక్టర్ జి.వి.పూర్ణచందు మాట్లాడుతూ ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మానవుడు సగర్వంగా తలెత్తుకుని తిరుగుతాడో,ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,ఎక్కడ ప్రపంచం ముక్క ముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోదో అక్కడ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉంటాయని గుర్తుచేశారు. భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవిగా ఆయన నిలిచారన్నారు. గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ బాలల హృదయాలను వికసింపజేయటానికి గురుకులాల తరహాలలో శాంతినికేతన్‌గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విద్యాలయాన్ని స్థాపించారని గుర్తుచేశారు. విద్యార్థి వికాస వాహిని వ్యవస్థాపక అధ్యక్షులు వేములపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆసియా ఖండంలో మొదటిసారి నోబుల్ బహుమతి పొందిన వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్ అని, గీతాంజలి వెలువడిన తర్వాత అన్ని దేశాల వారు రవీంద్రుని గ్రంథాలను చదవటాన్ని ప్రారంభించార న్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన వికాస వాహిని ముఖ్య సంచాలకులు మర్రి శావణి, విద్యార్థినీ విద్యార్థులు, వారి తండ్రులు, విద్యార్థి వికాస వాహిని ప్రతినిధులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188